

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

పేదవాళ్లను మోసగించడం కోసమే ప్రభుత్వం ఆర్-5 జోన్‌ను తీసుకువచ్చింది. రైతులకు, పేదలకు మధ్య చిచ్చు పెట్టడమే ఈ జోన్ తీసుకురావడం వెనుక ముఖ్య ఉద్దేశం. నాడు సీఆర్డీఏ విధివిధానాల్లో భాగంగా 5 శాతం భూమిని పేదల కోసం కేటాయించడం జరిగింది. కానీ వైసీపీ ఆర్-5 జోన్ పేరిట ఇరువర్గాల ప్రయోజనాలను కాలరాసేందుకు కుట్ర పన్నింది. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2177.8** కి.మీ.

24-7-2023 నడిచిన దూరం: **9.5** కి.మీ.

## జగన్‌రెడ్డిది పేదల పక్షమట..

# హతవిధీ!



అమరావతి: నిత్యం తాము పేదల పక్షమని చెప్పుకునేవారి మాటలు, చేతలు దానికి అనుగుణంగా ఉండాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. అయితే.. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి దానికి పూర్తిగా విరు ద్ధమని నిన్న అమరావతిలో పేదల ఇళ్లనిర్మాణానికి శంఖుస్థాపన సందర్భంగా మరోసారి నిరూపించుకున్నాడు.

తాను నివసించే తాడేపల్లి ప్యాలెస్‌కు కేవలం కూతవేటు దూరంలో ఉన్న కృష్ణాయపాలెం, వెంకటపాలెం గ్రామాలకు పోయి రావడానికి హెలి కాప్టర్ వాడాడు. ఈ అతిస్వల్ప గగన విహారం కోసం కృష్ణాయపాలెం, వెంకటపాలాల్లో రెండు హెలీప్యాడ్‌లు నిర్మించాల్సి వచ్చింది...ఇంత హడావిడి, ఖర్చు ఎందుకు? నవ్యాంధ్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నా తనకేమి పట్టదంటూ రాను పోనూ పావుగంట ప్రయాణానికి లక్షలు ఖర్చు పెట్టించిన జగన్ తాను పేదలపక్షమని నిరంతరం నిస్సిగ్గుగా అబద్ధాలాడతాడు. ఇలా విరుద్ధంగా ప్రవర్తిస్తూ ప్రత్యర్థుల్ని మాత్రం పెత్తందారులంటాడు.

ఉన్నత న్యాయ స్థానాల తీర్పులు, వ్యాఖ్యలకుభిన్నంగా ఈ భూమిపూజ కార్యక్రమాన్ని వివాదాస్పదంగా చేపట్టి, తన బహిరంగసభ, భూమిపూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలంటూ ఇచ్చిన జగన్ ఆదేశాల మేరకు అధికారులు అన్ని అడ్డదారులు తొక్కారు. సమీప డిపోల నుంచే కాక తుని, మార్కాపురం, పొదిలి తదితర డిపోల నుంచి మొత్తం 1100 ఆర్టీసీ బస్సుల తో పాటు బలవంతంగా ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి మరో 400 బస్సులు జన సమీకరణకు తరలించారు. పరీక్షల సమయమని కూడా చూడకుండా విద్యార్థులకు బస్సులు లేకుండా చేసి, వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పేదల పక్షపాతి జగన్‌రెడ్డి.

అధికార పర్యటనలకు జగన్

మిగతా 2లో..

జగన్ పర్యటనలో నల్ల బెలూన్లతో

## అమరావతి రైతుల నిరసన

- ఆర్ 5 జోన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉన్నప్పటికీ జగన్ ముందుకు వెళ్తున్నారని మండిపాటు
- కృష్ణాయపాలెం, తుళ్లూరు శిబిరాల వద్ద నల్ల జెండాలు, బెలూన్లతో నిరసన

అమరావతి: అమరావతి ప్రాతంలోని ఆర్ 5 జోన్‌లో పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేయటంపై అమరావతి రైతులు నిరసనలు వ్యక్తం చేశారు. కృష్ణాయపాలెం, తుళ్లూరు, వెంకటపాలెం శిబిరాల వద్ద రైతులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్ 5 జోన్‌పై హైకోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉన్నప్పటికీ ఆ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణంపై ముందుకెళ్తున్నారని వారు విమర్శించారు. కోర్టులపై జగన్‌కు గౌరవం లేదని దుయ్య బట్టారు. రాజధాని రైతులను కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని, కావాలనే ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.తమ సమాధులపై నుంచి ఎన్నికలకు వెళ్తున్నారని మండిపడ్డారు. నల్ల బెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు అమరావతి రైతులు బయటకు రాకుండా పోలీసులు కట్టడి చేశారు. అర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం పేరుతో పేదలను సీఎం జగన్ మోసం చేస్తున్నారని అమరావతి ప్రాంత రైతులు ఆరోపించారు. కోర్టులంటే జగన్‌కు పట్టింపు లేదని, అమరావతి రైతులను కావాలనే ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.



పేదలపేరుతో అమరావతిలో

## మరో జగన్నాటకం



- అమరావతి రాజధాని కాదంటూ ఇళ్లిస్తే పేదలకు ప్రయోజనమా?
- అది శ్మశానమని చెప్పి అక్కడే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఏమిటి?
- ఏ క్షణాన్నైనా హైకోర్టు తీర్పు రానుంటే ఈ హడావిడి ఎందుకు?
- 30 లక్షల పక్కాఇళ్లు కట్టిస్తామని ఎందుకు విఫలమయ్యారు?
- జగన్‌రెడ్డి పక్కా పేదల వ్యతిరేకి అని ధ్వజమెత్తిన నరేంద్ర

7

పిన్ని పసుపు, కుంకుమలు చెరిపింది

## సైకో జగనే!

గ్రానైట్ పరిశ్రమకు, కరెంటు ఛార్జీలు, రాయల్టీ తగ్గిస్తాం



3,4,5

- చెల్లి వాంగ్మూలం బయటకు రావడంతోనే ఫ్రస్టేషన్
- పైనున్న వైఎస్సార్, వివేకా ఆత్మలు క్షోభిస్తున్నాయి!
- మెడికల్ సీట్లు నడిబజార్లో అమ్మేస్తున్న మాయా జగన్
- ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా
- సంతనూతలపాడును దోచేస్తున్న కలెక్షన్ బాబు
- చీమకుర్తి బహిరంగసభలో యువనేత నారా లోకేష్

వివేకా హత్య కేసులో

## అవినాశ్‌రెడ్డి కొత్తనాటకం



- హత్య జరిగిన రోజు రాత్రి 4 గంటల పాటు ఫోన్ సంభాషణలు ఎందుకు?
- హత్యలో పాత్రదారులకు సూత్రధారి జగన్ రెడ్డే
- అవినాష్ రెడ్డి, ఇతరుల ప్రమేయంపై పలు ప్రశ్నలు సంధించిన పట్టాభి

6

## పిన్ని పసుపు, కుంకుమలు చెరిపింది

# సైకో జగనే!





చీమకుర్తి: పిన్ని పసుపు,కుంకుమలు చెరిపింది, తాళితెంచింది సైకో జగన్.. గత కొన్ని రోజులుగా ఎక్కడచూసినా చెల్లెలుఇచ్చిన వాంగ్మూలమే వస్తోంది,అదిచూసి పైనున్న వైఎస్, వివేకా ఆత్మలు క్షోభిస్తున్నాయని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చీమకుర్తి ఎమ్మార్వో ఆఫీస్ సెంటర్‌లో జరిగిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ సొంత తల్లి,చెల్లికి న్యాయంచేయని వాడు, రాష్ట్రప్రజలకు ఏంన్యాయం చేస్తాడు? సడన్‌గా ఫ్రస్ట్రేటెడ్ బాయ్ జగన్‌కి లోకేష్ ఎందుకు గుర్తొచ్చాడు? మొదటి ఆప్షన్.. అబ్బాయిలే బాబాయ్‌ని లేపే సారని షర్మిల ఇచ్చిన వాంగ్మూలం బయటకి రాకుండా ఉండటానికి. రెండో ఆప్షన్...అవినాష్‌ని కాపాడటానికి భారతిరెడ్డి లాబీయింగ్ చేసారంటూ సునీత ఇచ్చిన వాంగ్మూలం బయటకు రాకుండా ఉండటానికి. మూడో ఆప్షన్... బాబాయ్ మర్డర్ కేసులో ప్యాలస్ బ్రోకర్ సజ్జల ఇన్వాల్వ్ అయిన విషయం బయటకి రాకుండా ఉండటం కోసం. నాలుగో ఆప్షన్.. పైన చెప్పినవన్నీ. పై నుండి ఇవన్నీ చూసిన వైఎస్ ఆత్మ, వివేకా ఆత్మ మాట్లాడుకున్నాయి. వైఎస్‌తో వివేకా నువ్వు చాలా అదృష్టవంతుడివి అన్నయ్యా అన్నారు. ఏమైంది వివేకా అలా అంటున్నావ్ అన్నారు వైఎస్. నువ్వు ముందే వచ్చేసావ్ లేదంటే నాకు పట్టిన గతే నీకు పట్టేదన్నారు. అమ్మో అంతటార్చర్ నేను తట్టుకోలేను తమ్ముడూ అంటూ వెళ్లిపోయారు వైఎస్.

### ఈనేలపై పాదయాత్ర అదృష్టం

యువగళం..మనగళం..ప్రజాబలం. జోరువాన, వైకాపా బెదిరింపులు లెక్కచేయకుండా తరలి వచ్చారు. సంతనూతలపాడు యూత్ పవర్ సూపర్, చీమకుర్తి గెలక్సీ గ్రానైట్ ప్రపంచం మొత్తం ఫేమస్. మల్లవరం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, రామతీర్థం శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి సంతనూతలపాడు. ప్రజల దాహం తీర్చే రామతీర్థం, గుండ్లకమ్మ రిజర్వాయర్లు ఉన్న గొప్ప నేల సంతనూతలపాడు. దేశం కోసం పోరాడిన ప్రకాశం పంతులు గారు జన్మించిన నేల సంత నూతలపాడు. ఎంతో ఘన చరిత్ర ఉన్న నేలపై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం.

### అదే మానవత్వానికి, సైకోకి తేడా!

మానవత్వం ఉన్న సీఎంకి,సైకో సీఎం కి మధ్య ఎంతో తేడా ఉంది. రావత్ అనే గిరిజనుడుపై దాడిచేసి ఒక వ్యక్తి అతనిపై మూత్రం పోసాడు.నిందితుడి తాటతీసారు మధ్య ప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్‌చౌహాన్. బాధితుడిని ఇంటికిపిలిచి కాళ్లు కడిగి క్షమాపణ చెప్పి ఆదుకున్నారు. అలాంటి ఘటనే ఏపీలో జరిగింది. ఒంగోలులో గిరిజన యువకుడు నవీన్‌పై దాడిచేసి మూత్రం పోసాడు రామాంజనేయులు అనే దుర్మార్గుడు. నిందితుడిపై యాక్షన్ లేదు.. బాధితుడిని పట్టించుకున్నవాడు లేడు.

### మాయాబజార్ సిఎం జగన్!

జగన్ మతం, కులం క్యాష్, జగన్ ప్రభుత్వం ఓమాయాబజార్. ఆఖరికి మెడికల్ కాలేజీల్లో కూడా జగన్ బాదుడే బాదుడు. ఎన్ని కోట్లు ఖర్చయినా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థులను ఉచితంగా డాక్టర్లను చేస్తానని మాయ మాటలుచెప్పాడు.ఇప్పుడు మెడికల్ సీట్లు బజార్‌లో అమ్మేస్తున్నాడు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు దక్కాల్సిన మెడికల్ సీట్లను జగన్ అమ్ముకుంటున్నాడు. ఇప్పటి వరకూ కన్వీనర్ కోటాలో ఏడాదికి రూ.15వేల ఫీజు. మాయాబజార్ జగన్ ఫీజు ఎంత పెంచాడో తెలుసా? ఏడాదికి 20లక్షల ఫీజు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కట్టగలరా? ఒక్క సీటు కోటి రూపాయలు, అదీ ప్రభుత్వ మెడికల్ కాలేజిలో.దీనిపై ఏం సమాధానం చెబుతారని వైద్యశాఖ మంత్రి రజినిని అడిగితే, విద్యార్థులు ఇతర దేశాలకు వలస వెళ్లకుండా ఆపడానికి సీట్లు అమ్మకానికి పెట్టారట? కిర్గిస్థాన్, జార్జియా, ఫిలిప్పీన్స్, రష్యాలో ఎంబీబీఎస్ చేయడానికి 5౦1 సంవత్సరాలు రానుపోను చార్జీలు, హాస్టల్‌తో కలిపి కూడా గరిష్టంగా 35 లక్షలు అవుతుంది. ఎపిలో మెడిసిన్ చదవా లంటే రూ.కోటి కావాలి.

### గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీశాడు!

సిఎంగా ఈ ప్రాంతానికి హెలీకాప్టర్ పై వచ్చిన సైకో జగన్... గ్రానైట్ ఫ్యాక్టరీలకు యూనిట్ రూ.2కి ఇచ్చేలా ఇప్పుడే జీఓపై సంతకం పెట్టి వచ్చానన్నాడు, రాయల్టీ తగ్గించి, గ్రానైట్ పరిశ్రమను ఆదుకుంటానన్నాడు. ఆ పని చేయకపోగా, సర్ చార్జీల పేరుతో పరిశ్రమదారులపై అదనపు భారం మోపాడు.రాయల్టీ ఏకంగా 50శాతం పెంచి పరిశ్రమను దెబ్బతీశాడు. ఈఎస్ఐ హాస్పటల్ ప్రారంభిస్తానని చెప్పి మోసగించాడు, ఒంగోలు డైరీ ప్రారంభిస్తానని, అమూల్ కు కట్టబెట్టాడు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ పెంచేసిన రాయల్టీ, కరెంట్ ఛార్జీలు తగ్గించి గ్రానైట్ పరిశ్రమను ఆదుకుంటాం. మైనింగ్ యజమానులను మేము ఆదుకుంటాం. మీనుండి నేను కోరేది ఒక్కటే. లక్షలాదిగా యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించండి.

### కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. జగన్‌కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కిలో టమాటో రూ.100, కిలో పచ్చిమిర్చి రూ.100, మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

### దమ్ముంటే బిల్లులపై వేయండి స్టిక్కర్లు

జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్ కట్టింగ్ మాస్టర్. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసిన మొదటి సీఎం ఈ జగన్.

### మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి

జగన్‌మహిళల్ని నమ్మించిమోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏంమొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మఒడి ఇస్తా అని మోసం చేసాడు. 2వేల కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను. కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు -నెలకు రూ.1500అంటే ఏడాదికి రూ.18 వేలు, 5ఏళ్లకు రూ.90వేలు. 2) తల్లికి వందనం:ప్రతితల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3)దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్‌సిలిండర్లు ఉచితం 4)ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం.

### యువతకు నిరుద్యోగ భృతి ఇస్తాం!

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బ కొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కి ల్స్ మూసేసాడు. జీఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువు తున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000ఇస్తాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాదిజాబ్ నోటిఫికేషన్ ఇస్తాం.పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

(మిగతా వివరాలు 4వ పేజీలో)



# పిన్ని పసుపు, కుంకుమలు చెరిపింది సైకో జగనే!



### మోటార్లకు మీటర్లు - అన్నదాత ఉరితాళ్లు

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరి తాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టీడీపీ మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంట నే అన్నదాతకు ఏడాదికి రూ.20వేలు ఇస్తాం.

### ఉద్యోగులనూ వదల్లేదు..!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జీపీఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టీఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జీపీఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జీపీఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. అఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

### బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26 వేల బిసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాథ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వర రెడ్డిని అడ్డుకున్నాడు. బీసీలు అంటే జగన్ కి చిన్నచూపు. అమర్నాథ్ గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాదనికి కూడా వెళ్లలేదు. టిడిపి అమర్నాథ్ కుటుంబాన్ని ఆదుకుంది. మేం వచ్చాక అమర్నాథ్ గౌడ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం.

### దళితులను చంపటానికి లైసెన్సులిచ్చిన జగన్

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దుచేసిన 27 దళితసంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

తాడిపత్రిలో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ ఆనందరావు గారు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలపై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే ఆనందరావు గారు ఫ్యాన్‌కి ఉరి వేసుకొని చనిపోయారు. తాడిపత్రి వచ్చినప్పటి నుండి నాన్నకి టెన్షన్స్ పెరిగి ట్రాన్స్ ఫర్ కోసం ప్రయత్నం చేసారని పెద్ద కుమార్తె భవ్యశ్రీ చెప్పింది. జగన్ ఆ కుటుంబానికి అన్యాయం చేసాడు. ఆనందరావు కుటుంబాన్ని టీడిపి ఆదుకుంటుంది. ఆనందరావు ఆత్మ హత్యకు కారణం అయిన వారిని టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.

### మైనారిటీలను వదలని జగన్

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం,మిస్బా, హజీరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులు కూడా ఇవ్వడం లేదు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిన పథకాలన్నీ పునరుద్ధరిస్తాం.

### ప్రకాశంను గుండెల్లో పెట్టుకుంటాం!

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టీడిపి గౌరవాన్ని నిలబెట్టారు. 4సీట్లు గెలిపించారు. 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకొని అభివృద్ధిచేస్తాం. 2019లో వైసిపి 8 సీట్లు గెలిచింది. టీడిపి ఎమ్మెల్యేని కూడా పార్టీలో చేర్చుకున్నారు. మొత్తం 9 ఎమ్మెల్యేలు ఉన్నారు అంటే జిల్లా ఎలాఅభివృద్ధి చెందాలి? అభివృద్ధిలో దూసుకెళ్ళాలి. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లాకి జగన్ పీకింది ఏంటి? వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తా అన్నాడు. పూర్తి చేసాడా? 6సార్లు తేదీలు మార్చాడు. నడికుడి - కాళహస్తి పనులు రైల్వే పనులు పూర్తి అయ్యాయా?



### జగన్ పాలనలో ఎత్తిపోయిన పరిశ్రమలు

నేషనల్ ఇండస్ట్రియల్ మ్యాను ఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టీడిపి హయాంలో భూసేకరణ చేసాం. ఆ ప్రాజెక్ట్ జగన్ పాలనలో ఎత్తిపోయింది. దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చెయ్యాలని టీడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఆ ప్రాజెక్టుని అటక ఎక్కిం చింది జగన్ ప్రభుత్వం. గుండ్లకమ్మ ప్రాజెక్టు ను నాశనం చేసాడు. గేటు కొట్టుకు పోయిం ది. ప్రాజెక్టులోని నీరు మొత్తం ఖాళీ చేసారు. జగన్ అసమర్ధత కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. 12వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేసాడు. అది వచ్చి ఉంటే ఇక్కడ సుబాబుల్, జామాయిల్ రైతులకు ఎంతో మేలు జరిగేది.

### ఎమ్మెల్యే కలెక్షన్ బాబు లీలలు

సంతనూతలపాడుని అభివృద్ధిలో నంబర్ 1 చేస్తారని మీరు సుధాకర్ బాబుని గెలిపించారు. కానీ అయన సంతనూతలపాడుని అవినీతిలో నంబర్ 1చేసారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అవినీతి గురించి తెలుసుకున్న తరువాత నేను ఒక పేరు పెడతాను కానీ సుధాకర్‌బాబుగారు నాకు అఛాన్స్ ఇవ్వ లేదు. 2019లో కష్టపడి గెలిపించిన వైసిపి నాయకులు, కార్యకర్తలే అయనకి ముద్దుగా కలక్షన్ బాబు అని పేరు పెట్టారట. చిల్లర కొట్టు దగ్గర నుండి చీమకుర్తి గ్రానైట్ వరకూ కలక్షన్ బాబు బాదుడే బాదుడు. సెంటు స్థలాల పేరుతో తక్కువ రేటుకి రైతుల దగ్గర భూములు కొని ప్రభుత్వానికి ఎక్కువ రేటుకి అమ్మేసారు కలక్షన్ బాబు, ఆయన అనుచరులు. సెంటు స్థలాల్లో కలక్షన్ బాబు వాటా రూ.50 కోట్లు. అక్కడితో ఆగి పోలేదు వలంటీర్లను పంపి సెంటు స్థలాల లబ్ధిదారుల దగ్గర ఒక్కొక్కరి నుండి రూ.10 వేలు కొట్టేసారు.

### గుండ్లకమ్మలో ఇసుకను దోచేస్తున్నారు!

గుండ్లకమ్మనదిలో ఇసుకనుదోచేసి కోట్లు సంపాదిస్తున్నారు. వాచ్‌మాన్ పోస్టుల నుండి షిఫ్ట్ ఆపరేటర్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ పోస్టుల వరకూ అన్ని సేల్‌కి పెట్టారు కలక్షన్ బాబు. ప్రభుత్వ ఉద్యోగస్తుల పోస్టింగ్ కోసం కూడా కలక్షన్ బాబుకి కప్పం కట్టాల్సిందే. గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానుల్ని టార్చర్ చేస్తు న్నారు కలక్షన్ బాబు. లారీకి రూ.5000 వేలు కమిషన్ కట్టకపోతే లారీ కదలదు. కప్పం కట్టకపోతే కలక్షన్ బాబుకి కోపం వస్తుంది వెంటనే అధికారులను పంపి మైన్ సీజ్ చెయ్యడం, ఫైన్లు వేయించడం పనిగా పెట్టుకున్నారు. మద్దిపాడు మండలం అన్నంగి గ్రామంలో కలక్షన్ బాబు అక్రమ మైనింగ్ చేస్తున్నారు. గ్రావెల్ దందాలో కోట్లు కొట్టేస్తు న్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా చెయ్యని పనులు చేసినట్టు చూపి దొంగ బిల్లులు డ్రా చేసారు కలక్షన్ బాబు. కలక్షన్ బాబు అందరికీ సమన్యాయం చేస్తారట. సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా కప్పం కడితేనే పని అవుతుంది.

### జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

సంతనూతలపాడు నియోజకవర్గానికి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమని ఆదుకుంటానుఅని హామీ ఇచ్చాడు. నాశనం చేసాడు. రాయల్టీ, కరెంట్ ఛార్జీలు తగ్గి స్తానని హామీఇచ్చాడు. తగ్గించాడా? సీఎంగా చీమకుర్తికి వచ్చినప్పుడు యూనిట్‌కి రూ.2 తగ్గిస్తూ సంతకం చేసి వచ్చా అన్నాడు. అమలు అయ్యిందా? తగ్గించకపోగా సర్‌ఛార్జ్ పేరుతో మరో రూపాయి పెంచాడు. రాయల్టీ 50శాతం పెంచేసాడు. ఒంగోలు డైరీ తిరిగి ప్రారంభిస్తానని హామీ ఇచ్చి అమూల్‌కి కట్టబెట్టాడు, అదీ ఆగిపోయింది. చీమకుర్తిలో ఈఎస్ఐ ఆసుపత్రి కట్టిస్తానని ఇచ్చినహామీ ఏమైంది? సుబాబుల రైతులకు టన్నుకు రూ.5వేలు ఇస్తానని చెప్పాడు, ఏఎంసిల ద్వారా కొనుగోలు చేస్తానని అన్నాడు. టిడిపి హయాంలో టన్ను రూ.4 వేల నుండి రూ.4,500ఉంటే ఇప్పుడు ఎంత రూ.3 వేల లోపే.

### ఒంగోలు డైరీని తిరిగి ప్రారంభిస్తాం

సంతనూతలపాడును అభివృద్ధి చేసింది టిడిపి. సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, సిసి రోడ్లు వేసి అభివృద్ధి చేసింది టిడిపి. రూ.200కోట్లతో రోడ్లు వేసాం. రూ.150 కోట్లతో సురక్షిత తాగునీరు అందించేందుకు గ్రామాల్లో వాటర్ ట్యాంకులు నిర్మించాం. సంతనూత లపాడులో పసుపు జెండా ఎగరేయండి. సుబాబుల్, జామాయిల్ రైతులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీకుపెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పిస్తాం.ఒంగోలు డైరీని తిరిగి ప్రారంభిస్తాం. గుండ్లకమ్మ ప్రాజెక్టు కింద కీర్తిపాడు, చీరవను ప్పాలపాడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపూర్తిచేస్తాం. రామతీర్థం, గుండ్లకమ్మ రిజర్వాయర్లు, కారు మంచి మేజర్ కాలువ రిపేర్‌వర్క్స్ పూర్తిచేస్తాం. చీమకుర్తి మున్సిపాలిటీతో పాటు నియోజక వర్గంలో ఉన్న ప్రతిఇంటికి వాటర్ గ్రిడ్ పథ కం ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం.

### కార్యకర్తలను వేధించిన వారిని వదలను

టిడిపి జెండా మోసిన ప్రతి కార్యకర్తని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాను. టిడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టను. సంతనూతలపాడులో ఉన్నా సింగపూర్ పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా. కార్యకర్తల్ని వేధించిన అధికారుల పేర్లను ఎర్ర పుస్తకంలో రాసుకుంటున్నా. జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి చర్యలు తీసు కుంటాం. టిడిపి వస్తే వర్షాలు రావని అసత్య ప్రచారాలు చేస్తున్నారు. నేను ఎక్కడ అడుగు పెడితే అక్కడ వర్షం పడుతుంది.







మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# చీమకుర్తిలో కదంతొక్కిన యువగళం

## దారిపొడవునా వెల్లువెత్తిన జనప్రవాహం • యువనేతకు మహిళలు, యువత సంఘీభావం









సంతనూతలపాడు: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తిలో జనప్రభంజనంగా మారింది. దారిపొడవునా ఎటుచూసిన వెల్లువెత్తిన జనసందోహంతో పట్టణ వీధులన్నీ కిటకిటలాడాయి. యువగళానికి యువత, మహిళల పెద్దఎత్తున సంఘీభావం తెలియజేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. భారీవర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు యువనేతను ఆప్యాయంగా స్వాగతించారు. కిక్కిరిసిన జనంలో సైతం యువనేత అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగుతూ ముందుకు సాగారు. 164వరోజు యువగళం పాదయాత్ర చీమకుర్తి శివారు ఎన్ఎస్ పి కాలనీవద్ద నుంచి ప్రారంభం కాగా, అడుగడుగునా జనం పోటెత్తారు. పట్టణంలో ప్రధాన వీధులగుండా కొనసాగిన పాదయాత్ర ఎమ్మార్వో కార్యాలయం సమీపాన బహిరంగసభ వద్దకు చేరుకుంది. నియోజకవర్గం నలుమూలల నుంచి సభకు భారీగా ప్రజలు హాజరయ్యారు. యువనేత ప్రసంగిస్తున్న సేపు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆనందంతో కేరింతలు కొట్టారు.

అనంతరం నెహ్రూనగర్, మంచికలపాడు, చీమలమర్రి మీదు సంతనూతలపాడు శివారు వరకు పాదయాత్ర కొనసాగగా, దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి కష్టాలు తీరుస్తుందని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. 164వరోజు యువనేత 9.5 కి.మీ.ల దూరం నడిచారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2177.8 కి.మీ.లు పూర్తయింది.




# సమస్యల సుడిలో మా బతుకులు:

## చీమకుర్తి మండల చేనేత కార్మికులు

సంతనూతలపాడు నియోజకవర్గంలో చీమకుర్తి నెహ్రూనగర్‌లో మండల చేనేత కార్మికులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నేషనల్ హ్యాండ్లూమ్ సర్వే గణాంకాల ప్రకారం ఏపీలో 69,982 మంది చేనేత కార్మికుల నెలసరి ఆదాయం రూ.5వేలకంటే తక్కువ. చేనేతలకు పావలా వడ్డీ, చేనేత ఉత్పత్తుల్లో రిబేట్ వర్తింపజేయాలి. చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీని రద్దు చేయాలి. చేనేత వస్త్రాల మెటీరియల్ నూలు, రంగులు, రసాయనాలపై 18 శాతం జీఎస్టీ రద్దు చేయాలి. చేనేత కార్మికులకు రూ.5లక్షల బీమా పాలసీని వర్తింపజేయాలి. మగ్గాల షెడ్లలో పనిచేసే చేనేతలకు నేతన్న నేస్తం అందించాలి. ఏపీ చేనేత సహకారసంఘంలో 2,00,310 మంది సభ్యులున్నారు. వీరిలో లక్షమంది చేనేత పనులు మానేసి కూలీ పనులకు వెళుతున్నారు. నేతన్న నేస్తం పథకం కేవలం 81,700 మందికే అందుతోంది. అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలి. 50ఏళ్లకే చేనేతలు అనారోగ్య సమస్యల ఎదుర్కొంటున్నందున, 50ఏళ్ల వయసున్న వారికి పెన్షన్లు మంజూరు చేయాలి. టీడీపీ అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యలను పరిష్కరించాలి.

### చేనేతల సమస్యలు పరిష్కరిస్తాం

జగన్ అసమర్థ పాలనతో చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. గత నాలుగేళ్లలో 60మంది చేనేతలు ఆత్మహత్యలు చేసుకోగా, ముఖ్యమంత్రికి కనీసం పరామర్శించే మనసులేదు. చేనేతల కష్టాలను గుర్తించిన గత టీడీపీప్రభుత్వ హయాంలో రూ.110 కోట్ల రుణాలను మాఫీచేశాం. టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చాక చేనేత వస్త్రాలపై జిఎస్టీ రద్దుచేస్తాం. మగ్గాలున్న చేనేత కార్మికులకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కార్మికుల కోసం కామన్ వర్క్ షెడ్లు ఏర్పాటు చేస్తాం. అర్హులైన చేనేత కార్మికులందరికీ ఎటువంటి షరతులకు లేకుండా పెన్షన్లు అందజేస్తాం. గతంలో మాదిరిగా యార్న్, పట్టు సబ్సిడీలను అందిస్తాం. చేనేత కార్మికులకు చంద్రన్న బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలను కల్పిస్తాం. చేనేత పనివారలకు సబ్సిడీరుణాలను అందజేస్తాం.





# కలుషిత నీటితో వ్యాధులు:

## మంచికలపాడు గ్రామ దళితులు

సంతనూతలపాడు నియోజకవర్గం మంచికలపాడు గ్రామానికి చెందిన దళితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. మేము ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి చెందిన వాళ్లం. మా ప్రాంతంలో తాగునీరు కలుషితమై వస్తోంది. వీటిని మేం త్రాగడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులకు గురవుతున్నాము. ఇప్పటికే కిడ్నీ వ్యాధులతో మా ప్రాంతంలో 20 మంది చనిపోయారు. మా ప్రాంతంలో ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేయాలి. మా గ్రామానికి శ్మశానవాటిక లేదు, మీరు అధికారంలోకి వచ్చాక శ్మశానాన్ని ఏర్పాటు చేయాలి.

### ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తాం

గత ప్రభుత్వం దళితుల కోసం ప్రవేశపెట్టిన 27సంక్షేమ పథకాలను రద్దు చేసిన దళితద్రోహి జగన్‌రెడ్డి. దళితుల అభివృద్ధి కోసం ఖర్చుచేయాల్సిన ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు రూ.28,147 కోట్లు దారిమళ్లించి తీరని అన్యాయం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్‌గ్రిడ్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, శ్మశానం ఇతర మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం.



# వివేకా హత్య కేసులో అవినాశ్‌రెడ్డి కొత్తనాటకం

- హత్య జరిగిన రోజు రాత్రి 4 గంటపాటు ఫోన్ సంభాషణలు ఎందుకు?
- హత్యలో పాత్రదారులకు సూత్రదారి జగన్ రెడ్డే
- అవినాశ్ రెడ్డి, ఇతరుల ప్రమేయంపై పలు ప్రశ్నలు సంధించిన పట్టాభి



అమరావతి (చైతన్యరథం): వివేకానందరెడ్డి హత్యకేసులో 8వ నిందితుడిగా చేర్చబడిన అవినాశ్ రెడ్డి సీబీఐకి వందపేజీల లేఖ రాయడం, కేవలం కేసు విచార ణను అలస్యం చేయడానికి, తప్పుదోవ పట్టించదా నికేనని మీడియా స్టంట్ల ద్వారా ప్రజల్ని ఏమార్చడానికేనని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టా భిరామ్ వ్యాఖ్యానించారు.

సోమవారం నాడు తెదేపా కేంద్రకార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, పట్టాభి అవినాశ్ రెడ్డికి పలుప్రశ్నలు సంధించి, ఏమాత్రం నీతి, నిజాయితీలుట ఉన్నా వాటికి వెంటనే సమాధానంచెప్పాలిన డిమాండ్ చేశారు.

ఈ కేసులో తనకు, జగన్మోహన్ రెడ్డి, ఆయన కుటుంబసభ్యులకు ఎటు వంటి ప్రమేయం లేదని, చెప్పుకునే కుట్రలో భాగంగానే అవినాశ్ రెడ్డి ఈ కొత్తనాటకానికి తెరతీశాడని.. తనపాత్ర, ప్రమేయం లేకపోతే అవినాశ్ రెడ్డికోర్టులో వివరించుకోవాలే గానీ సీబీఐకి లేఖలురాయడం ఏమిటని పట్టాభి ప్రశ్నించారు. కోర్టుల్లో తమ తరుపున వాదనలు వినిపించడానికి లాయర్లకు అవినాశ్‌రెడ్డి, జగన్‌రెడ్డి కోట్లకుకోట్లు తగలేస్తు న్నారన్నారు. ప్రజల్ని మభ్యపెట్టడానికి, మీడియాస్టంట్ కోసం ఉత్తుత్తి లేఖలు రాయడం ఆపేసి, దమ్ము ధైర్యముంటే తాను అడిగే కింది ప్రశ్నలకు అవినాశ్ రెడ్డి వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

**ప్రశ్న 1 :** సీబీఐ ఛార్జ్ షీట్లో తెలిపినట్టు.. హత్యజరిగిన రోజు అర్ధరాత్రి 1.30 నిమిషాలనుంచి తెల్లవారుజామున 5.18నిమిషాల వరకు ఏ1 గంగిరెడ్డితో జరిపిన ఛాటింగ్‌పై ఏం సమాధానం చెబుతావు అవినాశ్ రెడ్డి?

అవినాశ్‌రెడ్డి వంద పేజీలలేఖలో వివేకాహత్యతో తనకు ఎటువంటి సంబంధంలేదని నమ్మించేందుకు తీవ్రంగా ప్రయాస పడినప్పటికీ వాస్తవాలు అందుకు పూర్తిభిన్నంగా ఉన్నాయి. హత్యకేసులో ఏ1గా ఉన్న గంగిరెడ్డితో అవినాశ్ రెడ్డి అర్ధరాత్రి 1.37నుంచి తెల్లవారాక 5.18 నిమిషాలవరకు ఛాటింగ్ చేయాల్సిన అవసరం ఏమిటి? అంతసేపు మర్డర్ ఏ విధంగా చెయ్యాలి.. సాక్ష్యాలు ఎలా రూపు మాపాలి అన్న అంశాలు ప్రతినిమిషం సూచనలు ఇవ్వడానికేనా గంగిరెడ్డితో అవినాశ్‌రెడ్డి ఛాటింగ్ చేసింది? అవినాశ్ రెడ్డి మొబైల్ నంబర్ 9989067352 నుంచి గంగిరెడ్డి మొబైల్ నంబర్ 9440281444ల మధ్య జరిగిన ఛాటింగ్ వివరాలు సీబీఐ ఛార్జ్ షీట్ లోని పేజీ నెం-69, 70లో చాలాస్పష్టంగా పేర్కొన్నారు. తెల్లవారు జామున 5.18 నిమిషాల వరకు గంగిరెడ్డితో ఛాట్ చేశాక, అవినాశ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతిరెడ్డికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి తముతో మేనిఫెస్టోపై మంత నాలు జరుపుతున్నాడని కృష్ణమోహన్ రెడ్డి, అజయ్ కల్లం సీబీఐకి చెప్పారు. అవినాశ్ రెడ్డి నుంచి తాను అప్పచెప్పిన పని సక్రమంగా పూర్తిచేశాడన్న ధృవీకరణ వచ్చాకే చిన్నాన్న ఇకలేరని జగన్ రెడ్డి 5.30నిమిషాలకు తనతో ఉన్న అజయ్ కల్లం తదితరులకు చెప్పింది నిజంకాదా?

**ప్రశ్న 2 :** సీఐ శంకరయ్యపై తనలేఖలో బురదజల్లిన అవినాశ్ రెడ్డి, సస్పెండ్ అయిన శంకరయ్యకు అక్టోబర్ 6, 2021న మరలా పోస్టింగ్ ఎందుకిచ్చారో చెప్పాలి.

సీఐ శంకరయ్య సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వాస్తవాలు చెప్పకుండా, పచ్చి అబద్దాలు వండివార్చారని తనలేఖలో బురదజల్లిన అవినాశ్ రెడ్డి, అతనిపై ఉన్న సస్పెన్షన్ తొలగించి, సీబీఐకి వాంగ్మూలమిచ్చిన కొద్దిరోజుల్లోనే అఘమేఘాలపై అక్టోబర్ 06, 2021న తిరిగి పోస్టింగ్ ఎందుకిచ్చారో అవినాశ్ రెడ్డి సమాధానంచెప్పాలి.

**ప్రశ్న 3 :** వివేకానందరెడ్డి నీకోసం ఎన్నికలప్రచారం చేశాడని నిరూపించగలవా అవినాశ్ రెడ్డి?

లేఖలో తనగెలుపుకోసం వివేకానందరెడ్డి చాలాకష్టపడి ప్రచారంచేశాడని, రాత్రింబవళ్లు ఎన్నికలప్రచారంలో నిమగ్నమయ్యాడని రాశాడు. నిజంగా వివేకానంద రెడ్డి, అవినాశ్ రెడ్డి గెలుపుకోసం పనిచేశాడా.. ప్రచారంచేశాడా అనే దానిలోనిజమెంతో జగన్ సొంతచెల్లి షర్మిలే సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో స్పష్టంగా చెప్పింది. అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి, మనోహర్ రెడ్డి మరికొందరు కలిసి తమచిన్నాన్న వి వేకానందరెడ్డిని ఎమ్మెల్సీగా ఓడించారని చెప్పింది. అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డిని తాను ఒప్పిస్తాను...కడపఎంపీగా నువ్వే పోటీచేయాలని వివేకానందరెడ్డి తనతో అన్నట్టు షర్మిల చెప్పింది. అవినాశ్ రెడ్డి ఎంపీగా పోటీచేయడానికి వీల్లేదు..నువ్వే చేయాలని మా చిన్నాన్న ఒత్తిడిచేయడంతో తానుకూడా ఒప్పుకున్నాను అని షర్మిల తన వాంగ్మూలంలో చెప్పింది. షర్మిల వ్యాఖ్యలు అలాఉంటే, వివేకానందరెడ్డి తన గెలుపుకోసం పనిచేశాడని అవినాశ్ రెడ్డి చెప్పడం ఎంతవరకు సరైంది? షర్మిల చెప్పిం దంతా అబద్ధమని చెప్పగల ధైర్యం అవినాశ్ రెడ్డికి ఉందా? షర్మిల స్టేట్ మెంట్ మొత్తం తప్పులతడకని అవినాశ్ రెడ్డి చెప్పగలడా? వివేకానందరెడ్డి యాక్టివ్ గా ఉంటే పులివెం దులలో తమఆటలు సాగవనే జగన్ సహకారంతో అవినాశ్ రెడ్డి వివేకాను అడ్డు తొలగించాడనేది సుస్పష్టమవుతోంది.

**ప్రశ్న 4 :** వివేకాహత్య వార్త తెలిసే సమయానికి జమ్మలమడుగు వెళ్తున్న నువ్వు, సూపర్ మ్యాన్ లా కేవలం 3 నిమిషాల 45 సెకన్లలోనే వివేకా ఇంటికి ఎలావెళ్లావు అవినాశ్ రెడ్డి?

ఉదయం 6.26నిల 16సెకన్లకు తాను ఎన్నిల ప్రచారానికి జమ్మల మడుగు వెళుతుంటే, శివప్రకాశ్ రెడ్డి తనకు ఫోన్ చేసి, వివేకానందరెడ్డి చనిపోయాడని చెప్పా డని, వెంటనే తాను 6.30నిమిషాలకు వివేకాఇంటికి చేరుకున్నానని అవినాశ్ రెడ్డి తన లేఖలో పేర్కొన్నాడు. అంటే కరెక్ట్ గా 3నిమిషాల 45 సెకన్లలో అవినాశ్ రెడ్డి , వివేకాఇంటికి చేరారు. ఇదెలాసాధ్యమైందో అవినాశ్ రెడ్డి చెప్పాలి. మార్చి 14 అర్ధరాత్రి నుంచి వేకువజామువరకు ఫోన్లు మాట్లాడిన అవినాశ్ రెడ్డి, తాను జమ్మల మడుగు వెళ్తున్నప్పుడు వివేకాహత్యవార్త తెలిసిందనడం పచ్చిఅబద్ధం.

**ప్రశ్న 5 :** హత్య కేసులో ఏ2 గా ఉన్న యాదాటి సునీల్ యాదవ్ మార్చి 14 మధ్యాహ్నం నుంచి 15 ఉదయం వరకు తరచూ మీఇంటికి వచ్చినట్టు గూగుల్ టేకౌట్ బయటపెట్టిన ఆధారాలపై నీ స్పందనేంటి అవినాశ్ రెడ్డి?

యాదాటి సునీల్ కుమార్ యాదవ్ 2019 మార్చి 14వతేదీ మధ్యాహ్నం నుంచి 15వతేదీ రాత్రివరకు ఎక్కడెక్కడ ఉన్నాడో గూగుల్ టేకౌట్ ద్వారా తేలింది. 14వ తేదీ మధ్యాహ్నం 12.46 నుంచి 12.56 వరకు, మరలా 01.04 నుంచి 01.43 వరకు అవినాశ్ రెడ్డి ఇంట్లోనే ఉన్నాడని, సాయంత్రం 4.10కి, 05.02 నుంచి 05.06వ రకు, 06.14 నుంచి 06.33వరకు, తరువాత రాత్రి 9.39 నుంచి 9.58వరకు అవినా శ్ రెడ్డి ఇంట్లోనే ఉన్నాడు. హత్యకేసులో ఏ2గా ఉన్న సునీల్ కుమార్ అర్ధరాత్రి, తెల్లా రాక అంతసేపు మీ ఇంట్లో ఎందుకున్నాడో సమాధానం చెప్పు అవినాశ్ రెడ్డి? ఇంత స్పష్టంగా హత్యకేసు ముద్దాయి మీ ఇంట్లో ఉన్న విషయాన్ని సీబీఐ ఛార్జ్ షీట్లో పేర్కొంటే, అవినాశ్ రెడ్డి తనలేఖలో తన ఇంటిచుట్టూ పెద్దపెద్దచెట్లుఉన్నాయని, గూగు ల్ టేకౌట్ సరిగా పనిచేయదని అత్యంత హాస్యాస్పదంగా తనలేఖలోరాసి, నూతన సాంకేతికపరిజ్ఞానానికే కొత్తఅర్థాలు చెబుతున్నాడు. చెట్లనీడలో లొకేషన్ ట్రేస్ చేయడం సాధ్యంకాదని చెప్పడం మీకే చెల్లింది అవినాశ్ రెడ్డి.

**ప్రశ్న 6 :** వై.ఎస్.రాజారెడ్డి ఆసుపత్రిలో ఫార్మిసిస్టుగా పనిచేసే ఉసిరెడ్డి శ్రీనివాసరెడ్డి సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంపై నీ సమాధానమేంటి అవినాశ్ రెడ్డి?

ఉసిరెడ్డి శ్రీనివాసరెడ్డి అనేవ్యక్తి రాజారెడ్డి ఆసుపత్రిలో ఫార్మసిస్ట్. అతను సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో హత్యజరిగిన నాడు వివేకానందరెడ్డి ఇంటికి తనని బ్యాండేజీ, కాటన్ తీసుకురమ్మని చెప్పినట్టు, అవి తీసుకొన వివేకానందరెడ్డి ఇంటికెళ్లే సరికి, బెడ్రూమ్ క్లోజ్ చేసి ఉన్నట్టు గమనించానని చెప్పాడు. అప్పుడే శివశంకర్ రెడ్డి, వై.ఎస్.భాస్కర్ రెడ్డి బెడ్ రూమ్ నుంచి బయటకువచ్చి, తాను తెచ్చిన బ్యాండేజీ, కాటన్ సరిపోదని మందలించి మరికొంత తీసుకురమ్మని, ఈ.సీ.గంగిరెడ్డి ఆసుపత్రికి పంపినట్టు సీబీఐకి తనవాంగ్మూలంలో శ్రీనివాసరెడ్డి తెలియచేశాడు. నీ తండ్రి భాస్కర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డితో ఎందుకు కాటన్ బ్యాండేజీ తీసుకురమ్మన్నాడో సమాధానం చెప్పు అవినాశ్ రెడ్డి? తాముచేయించిన గొడ్డలిపోట్లకు శ్రీనివాసరెడ్డి మొదట రాజారెడ్డి ఆసుపత్రి నుంచి తెచ్చిన కాటన్, బ్యాండేజీ సరిపోదని తిరిగి భారతిరెడ్డి తండ్రి ఈ.సీ.గంగిరెడ్డి ఆసుపత్రికి పంపినమాట నిజంకాదా? రాజారెడ్డి, గంగిరెడ్డి ఆసుపత్రులు పెట్టింది హత్యలుచేసి శవాలకు కట్లుకట్టి, కుట్లువేయడానికేనా? శ్రీనివాసరెడ్డి, తన వాంగ్మూలంలో మీ తండ్రి, నీ కుడిభుజం శివశంకర్ రెడ్డిల పాత్ర గురించి చాలా స్పష్టంగా చెప్పాడు. దీనిపై సమాధానమేంటి అవినాశ్ రెడ్డి?

**ప్రశ్న7 :** సాక్షిలో వివేకాహత్యను గుండెపోటుగా ప్రచారం చేయడం వెనక నీ ప్రధాన అనుచరుడు శివశంకర్ రెడ్డి పాత్రపై సమాధానం చెప్పు అవినాశ్ రెడ్డి?

**ప్రశ్న 8 :** సాక్షి టీవీకి చెందిన మోపూరి బాలకృష్ణారెడ్డి సీబీఐకి చెప్పిన దాన్నిబట్టి ఉదయం 06.24 నిమిషాలకు శివశంకర్ రెడ్డి నుంచి తనకు ఫోన్ వచ్చిందని, అవినాశ్ రెడ్డి జమ్మలమడుగు ప్రచార కార్యక్రమానికి విలేకరిని పంపాలని చెప్పినట్టు. ఆ తర్వాత బాలకృష్ణారెడ్డి తన జూనియర్ అయిన నేలటూరి శివానందరెడ్డికి ఫోన్ చేసి జమ్మలమడుగు వెళ్లాలని కోరినట్టు ఉంది. కానీ ఎప్పుడైతే సీబీఐవారు నేలటూరి శివానందరెడ్డిని విచారించారో అప్పుడే బాలకృష్ణారెడ్డి చెప్పింది పూర్తి అవాస్తవమని, అసలు ఆ సమయంలో తనకు బాలకృష్ణారెడ్డి ఫోన్ చేసి జమ్మలమడుగు కార్యక్రమం గురించి చెప్పలేదని శివానందరెడ్డి సీబీఐ ఎదుట కుండబద్దలు కొట్టాడు. దీనిని బట్టి, శివశంకర రెడ్డి 06.24 నిమిషాలకు బాలకృష్ణారెడ్డికి ఫోన్ చేసింది కేవలం గుండెపోటు స్క్రిప్ట్ తో మాత్రమేనని తేటతెల్లమవుతోంది. శివశంకర్ రెడ్డి ఆదేశాలతో, బాలకృష్ణారెడ్డి చొరవతో ఉదయం 06.24 నిమిషాలనుంచే సాక్షి టీవీలో వివేకా గుండెపోటు కథక శ్రీకారం చుట్టారన్నది నిజమో..కాదో జవాబుచెప్పు అవినాశ్ రెడ్డి? నేలటూరి శివానంద రెడ్డి సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంపై నీ స్పందనేమిటి?

వివేకా హత్యకేసు నుంచి ఏదోవిధంగా బయటపడాలనే ఆరాటంతో నిందితుడు అవినాశ్ రెడ్డి, జగన్ బృందగణం... సునీల్ యాదవ్ తల్లి, ఉదయ్ కుమార్ రెడ్డి భార్య వంటివారిని బజారుకీడ్చడం అత్యంత బాధాకరం. వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన ముద్దాయిలు అవినాశ్ రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి అయితే వారిని వెనకుండి నడిపించింది జగన్మోహన్ రెడ్డే." అని పట్టాభి స్పష్టంచేశారు.

## ఫిర్యాదు వెనక్కి తీసుకుంటే వైఎస్ సునీతకు రూ. 500 కోట్లు ఇస్తామన్నది నిజమా? కాదా?: బోండా ఉమ

- వివేకా హత్య కేసులో సీబీఐ ఛార్జ్ షీట్‌పై జగన్ స్పందించాలన్న బోండా ఉమ
- సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా సీబీఐ ప్రశ్నించాలని డిమాండ్
- త్వరలోనే ఏ9, ఏ10 పేర్లు కూడా బయటకు వస్తాయని వ్యాఖ్య



విజయవాడ (చైతన్యరథం): సొంత మనుషులే ఇంత క్రిమినల్ మైండ్‌తో ఉంటా రంటూ వైఎస్ వివేకానందరెడ్డి కూతురు సునీత చెప్పిన మాటలు ముఖ్యమంత్రి జగ న్ నిజస్వరూపానికి నిదర్శనమని టీడీపీ నేత బోండా ఉమ అన్నారు. వివేకా హత్య కేసు లో అవినాశ్ రెడ్డిని కాపాడేందుకు యత్నిం చిన వారంతా జైలుకు వెళ్లే సమయం ఆసన్నమయిందని చెప్పారు. హత్య కేసులో సీబీఐ వేసిన అదనపు ఛార్జ్ షీట్‌పై జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు. వివేకా హత్య కేసులో ఫిర్యాదును వెనక్కి తీసుకుం టే సునీత కుటుంబానికి రూ. 500 కోట్లు ఇస్తామన్నది నిజమా? కాదా? అని ప్రశ్నిం చారు. సునీత ఇంటికి జగన్ భార్య భారతి వెళ్లింది నిజమా?కాదా? అని అడిగారు. వివేకా హత్య కేసులో టీడీపీ నేతల పేర్లను చెప్పాలని సునీతకు సూచించిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామ కృష్ణారెడ్డిని కూడా సీబీఐ ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. హత్య కేసు నిందితులను కాపాడేందుకు వ్యవస్థలను జగన్ మేనేజ్ చేశారని ఆరోపించారు. త్వరలోనే ఈ కేసులో ఏ9, ఏ10 పేర్లు కూడా బయటకు వస్తాయని చెప్పారు.

## చంద్రబాబు ఇంటి నిర్మాణానికి తొలగిన అడ్డంకులు

**- భూమి పూజ చేసిన టీడీపీ నేతలు -**



కుప్పం/అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు చేపట్టనున్న సొంతింటి నిర్మాణానికి ఎట్టకేలకు అడ్డంకులు తొలగిపోయాయి. సొంత ఇంటి నిర్మాణం కోసం ఏడాదిన్నర క్రితం స్థలం కొని, ప్రహరీ పనులు చేపట్టారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు రావడంలో జాప్యం కొనసాగింది. ఎట్టకేలకు పీఎంకే ఉడా నుంచి మూడు రోజుల క్రితం అనుమతులు లభించాయి. శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీ శివపురం వద్ద కుప్పం- పలమనేరు జాతీయరహదారి పక్కన రెండు ఎకరాల స్థలంలో ఇంటి నిర్మాణ పనులను పూజలతో ఆదివారం ప్రారంభించారు. నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ కన్వీనర్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మునిరత్నం, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది ఆఖరు లోపు ఇంటి నిర్మాణం పూర్తిచేయాలని భావిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు.

## అమ్మఒడి కార్యక్రమం కోసం సభకు విద్యార్థుల తరలింపుపై హైకోర్టులో పిల్

**స్కూల్ పిల్లల ముందు పెళ్ళాలు, పెళ్ళిళ్లు అంటూ రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వడం ఏంటని పిటిషనర్ సూటీ ప్రశ్న**



**అమరావతి (చైతన్యరథం):** అమ్మఒడి కార్యక్రమం కోసం కురుపాం సభకు విద్యార్థినీ విద్యార్థులను తరలించడంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఆదివాసి హక్కుల పోరాట సమితి తరఫున న్యాయవాది జడ శ్రవణ్ పిటిషన్ వేశారు. ప్రభుత్వం లేదా రాజకీయ సభలకు పిల్లలను తరలించవద్దని 2019లో హైకోర్టు ఆదేశాలు చేసింది. ఇలా తరలిస్తే పిల్లల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినట్లేనని గతంలో హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా కురుపాం సభకు వేలాది మంది విద్యార్థులను అధికారులు తరలించారు. విద్యార్థులను తరలించామని ఇప్పటికే ఆర్‌టీఐ ద్వారా పిటిషనర్‌కు విద్యాశాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. ఆర్‌టీఐ సమాచార కాపీలను పిటిషన్‌కు పిటిషనర్ జత చేశారు. కురుపాం సభలో ముఖ్యమంత్రి జగన్ రాజకీయ ఉపన్యాసం కూడా పెన్‌డ్రైవ్‌లో కోర్టుకు సమర్పించారు. కురుపాం సభలో సీఎం జగన్ ప్రసంగాల్లో పెళ్ళాల గొడవను ప్రస్తావించిన అంశాన్ని కూడా పిటిషనర్ లేవనెత్తారు. స్కూల్ పిల్లలకు పెళ్ళాలు, పెళ్ళిళ్లు, రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వటం ఏంటని పిటిషనర్ ప్రశ్నించారు. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ హెూం సెక్రటరీని ప్రతివాదులుగా పిటిషనర్ చేర్చారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# పేదలపేరుతో అమరావతిలో మరో జగన్నాటకం

**- అమరావతి రాజధాని కాదంటూ ఇళ్లిస్తే పేదలకు ప్రయోజనమా?**
**- అది శ్మశానమని చెప్పి అక్కడే పేదలకు ఇళ్లు ఇవ్వడం ఏమిటి?**
**- ఏ క్షణాన్నైనా హైకోర్టు తీర్పు రానుంటే ఈ హడావిడి ఎందుకు?**
**- 30 లక్షల పక్కాఇళ్లు కట్టిస్తామని ఎందుకు విఫలమయ్యారు?**
**- జగన్ రెడ్డి పక్కా పేదల వ్యతిరేకి అని ధ్వజమెత్తిన నరేంద్ర**



**అమరావతి (చైతన్యరథం):** గత నాలుగేళ్లకు పైగా తన మాటలు చేతలతో పేదల్ని పూర్తిగా వంచిస్తూ వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వారికి పక్కాఇళ్ల పేరుతో రాజధాని అమరావతిలో మరో జగ న్నాటకానికి తెరతీశారని మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు.

సోమవారం నాడు తెదేపా కేంద్ర కార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. నవ్యాంధ్రను ఎంతో ఉన్నత స్థితికి తీసుకెళ్లగలిగిన సత్తా ఉన్న రాజధాని అమరావతి ప్రాజెక్టును పూర్తిగా ధ్వంసం చేసి, దాన్నిశ్మశానంతో సమానమని వర్ణించి, త్వరలో తాను విశాఖపట్నానికి తరలిపోతానంటూ తరచుగా నొక్కివక్కాణిస్తున్న జగన్ రెడ్డి అటువంటిచోట పేదలకు ఇళ్లంటూ వారిని మోసంచేస్తున్నాడని నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో పేదలకు సెంటు పట్టాలు ఇవ్వడానికి వ్యతిరేకంగా కొందరు రైతులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా స్పష్టమైన షరతులతో ఆ మేరకు ప్రభుత్వానికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై హైకోర్టు తుది నిర్ణయం వచ్చేవరకు ఆ స్థలాలపై లబ్ధిదారులు ఎటువంటి హక్కులను కోరరాదని.. ఈ మేరకు కేటాయింపు ఉత్తర్వుల్లో స్పష్టం చేయాలని కూడా ఆదేశించిందని నరేంద్ర వివరించారు. ఇటీవల.. హైకోర్టు కూడా ఈ విషయంలో తమ తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తే ప్రజాధనం దుర్వినియోగానికి ఎవరు బాధ్యులని సూటిగా ప్రశ్నించింది. విచారణలు ముగిసి ఏ క్షణాన్నైనా హైకోర్టు తుదితీర్పు రానున్న తరుణంలో పేదల ఇళ్లకు నిన్న శంఖుస్థాపన పేరుతో జగన్ రెడ్డి హడావిడి అనుమానాస్పదంగా ఉందని నరేంద్ర అన్నారు.

## పక్కాఇళ్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసిన జగన్ రెడ్డి పేదల పక్షపాతా?

అమరావతి ప్రాంతంలోని దళితులు, బలహీనవర్గాలు, మైనారిటీలు భూములు త్యాగం చేస్తేనే రాష్ట్రరాజధాని నిర్మాణానికి మార్గం సుగమమైంది. అలాంటి త్యాగధనుల్ని అవ హేళన చేస్తూ నేడు జగన్మోహన్ రెడ్డి సామాజిక రాజధాని అని ప్రకటించడం విడ్డూరం గా ఉంది. రాజధానిలో ఉన్న 32శాతం దళితులు, 14శాతం బీసీలు, 5 శాతమున్న మైనారిటీలు తరతరాలనుంచి అనుభవిస్తున్న భూములు ఇస్తేనే అమరావతికల సాకారమైంది. దాన్ని విస్మరించిన జగన్ రెడ్డి, తన రంగులపిచ్చితో ప్రభుత్వ కార్యక్రమాల్ని, పార్టీ కార్యక్రమాల్ని ఒకేగాటన కట్టడం బాధాకరం. ప్రభుత్వభవనాలు, ప్రజల ఆస్తులపై తనపార్టీ రంగులేయడంపై గతంలో హైకోర్టు చీవాట్లు పెట్టినా జగన్ వైఖరిలో మార్పురాలేదు. అధికారంలోకి రాకముందు పేదలకు 30లక్షల ఇళ్లుకట్టిస్తానన్న జగన్, నాలుగేళ్లలో 7 లక్షల ఇళ్లు కూడా కట్టకపోవడంపై ఏం సమాధానం చెబుతాడు? సెంటుపట్టాల పంపిణీపేరుతో భూములుకొని, వందలకోట్లు కొట్టేసిన మీరు, మీ పార్టీ నేతలు పేదలపక్షపాతులు ఎలా అవుతారు? గతంలో పనిచేసిన ప్రభుత్వాలు ఏవైనా ప్రతి పేదవాడికి ఇంటినిర్మాణంకోసం 2 నుంచి 3 సెంట్ల ఇళ్లస్థలాలు ఇచ్చాయి. జగన్ ఒక్కడే వేలకోట్లు కొట్టేయడానికి సెంటుపట్టాల పేరుతో ఎందుకూ పనికిరాని భూముల్ని పేదలకు అంటగట్టాడు. అమరావతి ప్రాంతంలో టీడీపీప్రభుత్వం పేదలకోసం నిర్మించిన టిడ్కోఇళ్లను నాలుగేళ్లు దాటినా జగన్ ఎందుకు వారికి ఇవ్వలేదు? జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఇళ్లను పేదలకు ఇచ్చినట్టయితే, 5వేల కుటుంబాలు సంతోషంగా ఉండేవి. నాఎస్సీలు, నాఎస్టీలు, నా బీసీలు అని ఉత్తుత్తిజపాలు చేయడం తప్ప జగన్ నిజంగా పేదలకు న్యాయంచేసే మనిషికాదని అతనిచర్యలతోనే తేలిపోయింది.

తానెంతో ఘనంగా చెప్పుకుంటున్న సెంటు స్థలంలో పేదలు ఏ విధంగా సౌకర్యంగా నివసించగలరో జగన్ రెడ్డి చెప్పాలి. పేదలకు ఎవరు ఎలాంటి ఇళ్లుకట్టించారో తెలుసుకోవడానికి రాజధానిలో గతంలో చంద్రబాబుకట్టించిన ఇళ్లు, నాలుగేళ్లలో జగన్ కట్టించిన ఇళ్లే నిదర్శనం.

**తానెంతో ఘనంగా చెప్పుకుంటున్న సెంటు స్థలంలో పేదలు ఏ విధంగా సౌకర్యంగా నివసించగలరో జగన్ రెడ్డి చెప్పాలి. పేదలకు ఎవరు ఎలాంటి ఇళ్లుకట్టించారో తెలుసుకోవడానికి రాజధానిలో గతంలో చంద్రబాబుకట్టించిన ఇళ్లు, నాలుగేళ్లలో జగన్ కట్టించిన ఇళ్లే నిదర్శనం.**

4 సంవత్సరాల 3నెలలు తాడేపల్లి ప్యాలెస్ లో నిద్రపోయిన జగన్ కు ఉన్నపళంగా



అమరావతిలో చంద్రబాబు కట్టించిన టిడ్కోఇళ్లు



జగన్ రెడ్డి కట్టిస్తున్న ఇరుకు గదుల ఇళ్లు

పేదలజీవితాలు గుర్తుకురావడం విడ్డూరంగా ఉంది. ఎన్నికలకు కేవలం 6, 7 నెలలే ఉన్నందున ఒకేసారి రాత్రికి రాత్రి పేదల్ని ఉద్ధరించినట్టు కట్టుకథలు చెబుతున్నాడు. పేదల్ని తాను ఎలా ఉద్ధరించాడో కూడా జగన్ చెబితే బాగుండేది. ప్రజలకోసం, రాష్ట్రం కోసం గతప్రభుత్వం నిర్మించతలపెట్టిన అమరావతి నిర్మాణాన్ని నాశనం చేయ డమే నా జగన్ ఉద్ధరణ? రాజధానికి భూములిచ్చిన రైతుల్ని రోడ్డునపడేసి, వారి జీవితాల తో ఆటలాడటమేనా ఉద్ధరణ? రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులతో చేసుకున్న ఒప్పందంప్రకారం ప్రభుత్వం వ్యవహరించాల్సిందేనన్న హైకోర్టు తీర్పుని తుంగలోతొక్కి, ప్రజారాజధానిని వివాదాల రాజధానిగా మార్చింది జగన్ రెడ్డికాదా? హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లిన జగన్, రైతులు కూడా సుప్రీంకోర్టు గడపతొక్కేలా చేశాడు. అదే జగన్ ఇప్పుడు కోర్టులో తప్పుడు కేసులువేశారని నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నాడు. తనపై ఉన్న సీబీఐ, ఈడీ కేసులువాదించే న్యాయవాదులకు న్యాయంచేయడానికి జగన్ సుప్రీంకోర్టును ఆశ్రయించాడుతప్ప, నిజంగా పేదలపై ప్రేమ తో కాదు. సుప్రీంకోర్టులో జగన్ అవినీతి, అక్రమాస్తుల కేసులు వాదించే లాయర్లు నిరం జన్ రెడ్డి, ముకుల్ రోహిత్గీ, వైద్యనాథన్ లాంటివారికే హైకోర్టు ఇచ్చిన విస్పష్టమైన తీర్పుపై సుప్రీంకోర్టులో వాదించే అవకాశం ఇవ్వడం పేదలకోసమా.. లేక వారిని బాగుచేయడం కోసమో జగన్ రెడ్డే చెప్పాలి. తాను వ్యక్తిగతంగాచెల్లించాల్సిన సొమ్ముని పేదల తరుపున వాదిస్తున్నట్టు నమ్మించి, ప్రభుత్వసొమ్ముని వారికిచెల్లించడం జగన్ పేదల్ని ఉద్ధరించడం అవుతుందా? ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు అమలు కావ డంలేదని రాజధాని రైతులు సుప్రీంకోర్టుకువెళితే, రాష్ట్రప్రభుత్వం వారికి వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లడం, ముమ్మాటికీ జగన్ కేసులువాదించే లాయర్లను బతికించడానికే.

శ్మశానంగా మార్చిన చోట పేదలకు ఇళ్లా?

రాజధానిలో పేదలకు సెంటుపట్టాలిచ్చిన జగన్ రెడ్డి, అమరావతే రాజధాని అదిఎప్పటికీ మారదని ప్రకటించే దమ్ము, ధైర్యం ఉన్నాయా? మొదటిసారిగా మనందరి అమరావతి అనే జగన్ మాట ఉత్తుత్తిమాటేనా... లేక అవసరాలు, అవకాశాల్ని బట్టి మారుతుందా ? ఎక్కడెక్కడివారికో అమరాతిలో ఇళ్లపట్టాలిస్తున్న జగన్ తానుమాత్రం విశాఖకు వెళ్లడానికి సిద్ధమవుతున్నాడు. రాజధాని అమ రావతిని సర్వనాశనంచేసిన జగన్, ఆప్రాంతంలో పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వడం ముమ్మాటికీ వారిని వంచించడమే. అమరావతి ఎడారని, శ్మశానమని ప్రచారం చేసిన జగన్, ఇప్పుడు తాను పేదలకు ఇస్తున్న సెంటుపట్టా విలువ రూ.7లక్షలు ఎలాఅవుతుందో సమాధానంచెప్పాలి. రాష్ట్రరాజధాని అమరావతే అని జగన్ ప్రకటిస్తే, పేదలఇంటిస్థలం విలువ 7లక్షలుకాదు..దానికి మూడింతలు పెరుగుతుంది. పేదలపై జగన్ చూపుతున్న ప్రేమ అంతా ఉత్త కపటనాటకమే. జగన్‌కు నిజంగా ప్రేమే ఉంటే రాజధానిలో పేదలకు కడతానంటున్న 50వేలఇళ్లు పోలవరం నిర్వాసితులకు నిర్మిస్తే, ప్రాజెక్ట్ పూర్తవుతుందికదా! అవసరమున్నచోట చేయకుండా, అవసరంలేని చోట హడావిడిచేసి ప్రజల్ని నమ్మించే ప్రయత్నాలు చేస్తే బొక్కబోర్లా పడటంఖాయం. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసిన సమయంలో వర్షాలుపడే సమయంలో, హడావిడిగా బురదలో ప్రజలకు ఇంటిస్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చింది? ప్రజధనాన్ని తనవ్యక్తిగత అవసరాలకోసం విలాసవంతంగా ఖర్చుచేయడంలో జగన్ ను మించిన వారులేరు. భవిష్యత్ లో కోర్టు తీర్పు తనకు వ్యతిరేకంగా వస్తే, అమరావతిలో ఇటుకకూడా కదపలేనన్న భయంతోనే జగన్ తూతూమంత్రంగా హడావిడిగా ఇళ్లనిర్మాణానికి తెరలేపాడు అని నరేంద్ర వివరించారు.

# ఐప్యాక్ గుప్పిట్లో రాష్ట్ర ప్రజల సమాచారం

- తిరిగి మొత్తం వైసీపీకే చేరుతోంది
- అధికార పార్టీ ప్రయోజనాల కోసం సమాచారం దుర్వినియోగం
- ప్రజల వ్యక్తిగత వివరాలతో సమాచార సేకరణ ముమ్మాటికీ చట్టవిరుద్ధం
- ఐప్యాక్ సూచనలతోనే ఇతర పార్టీల ఓట్లను తొలగిస్తున్నారు
- ఓటరు జాబితా పరిశీలనకు బీఎల్ఓల వెంట వాలంటీర్లు వెళ్లడం అధికారపార్టీ కుట్రలో భాగమే
- డేటా చౌర్యంపై ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలి
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్



అమరావతి (చైతన్యరథం): వాలంటీర్లు సేకరిస్తున్న ప్రజల సమాచారం మొత్తం ఐప్యాక్ సంస్థకు చేరుతోందని, రాష్ట్రంలోని వాలంటీర్ వ్యవస్థ నియంత్రణ, పర్యవేక్షణ బాధ్యతలు సైతం ఆ సంస్థే చూస్తోందని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ఆరోపించారు. వాలంటీర్లు సేకరించే ప్రజల సమాచారం కొన్ని ప్రైవేట్ కంపెనీలకు, ఐప్యాక్‌కు చేరి తిరిగి వైసీపీకే చేరుతోందన్నారు. వాలంటీర్లు సేకరిస్తున్న ప్రజల సమాచారం మొత్తం ప్రైవేట్ కంపెనీలు, వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందని తాము గతంలోనే చెప్పినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఐప్యాక్ సంస్థ వైసీపీకి రాజకీయ సలహాదారుగా పని చేస్తోందన్నారు. ఆ సంస్థకు వాలంటీర్ల పర్యవేక్షణ, నియంత్రణను జగన్ ప్రభుత్వం అప్పగించిందన్నారు.

### అందరూ ఐప్యాక్‌లో పనేచేసిన వారే

వాలంటీర్ల వ్యవస్థ నిర్వహణకు రూ.400 కోట్లు ఎఫ్ఓఏ (ఫీల్డ్ ఆపరేషన్స్ ఏజెన్సీ) అనే కన్సల్టెన్సీకి చెల్లించినట్టు ప్రభుత్వం చెప్పిందని విజయకుమార్ తెలిపారు. ఎఫ్ఓఏ అనేది రామ్ ఇన్ ఫో లిమిటెడ్, కసిరెడ్డి రాజిరెడ్డికి చెందిన యూనికార్ప్ సొల్యూషన్స్, ఉపాధి టెక్నో సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సిటిజన్ అలయెన్సెస్ అనే సంస్థల కలయికతో ఏర్పడిన సంస్థ. ఎఫ్ఓఏ ఒక నోషనల్ ఏజెన్సీ. అది ఐప్యాక్‌లో ఒక భాగం మాత్రమే. ఎఫ్ఓఏ వ్యవహారాలను ముగ్గురు వ్యక్తులు నిర్వహిస్తున్నారు. అనురాగ్ రెడ్డి, బొల్లా జయేశ్‌రావు, ఎద్దుల పూర్ణదుర్గారావు. ఈ ముగ్గురూ డైరెక్టర్ల హోదాలో ఎప్పటికప్పుడు వివరాల్ని కసిరెడ్డి రాజిరెడ్డికి చెబుతుంటారు. జయేశ్‌రావు అనే వ్యక్తి 2019లో వైసీపీ తరుపున ప్రచార బాధ్యతలు నిర్వహించారు. ఏపీ గవర్నర్ టీమ్ లో పనిచేశారు. తరువాత రామ్ ఇన్ఫో లోకి వచ్చారు. ఐప్యాక్ ఆదేశాల ప్రకారమే అతను రామ్ ఇన్ ఫో ఏర్పాటు చేశారు. పూర్ణదుర్గారావు ఐప్యాక్ లో పనిచేశారు. ప్రస్తుతానికి రామ్ ఇన్ ఫోలో ఉన్నాడు. గతంలో తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్, ఆ జిల్లా అధికార యంత్రాంగానికి కొన్ని ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాల్లో చాలా స్పష్టంగా ఎఫ్ఓఏ అనే సంస్థ మండల, జిల్లాస్థాయి అధికారుల్ని కలిసి మాట్లాడతారని, వాలంటీర్ల నుంచి సమాచారం సేకరించి, డేటా పోర్టల్ నిర్వహిస్తారని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ ఆదేశాల్లో దినేశ్ మోరే అనే వ్యక్తి పేరు ప్రస్తావించారు. అతను ఎవరా అని ఆరా తీస్తే, అతని లింక్డ్ ఇన్ ప్రొఫైల్‌లో ఐప్యాక్ కోర్ టీమ్ సభ్యుడని ఉంది. అనురాగ్ రెడ్డి, బొల్లా జయేశ్‌రావు, ఎద్దుల పూర్ణదుర్గారావులు డైరెక్టర్లు అయితే, జంగా కౌశిక్ రెడ్డి, కృష్ణప్రదీప్, అభిషేక్ కామవరపు అనే వ్యక్తులు వైస్ ప్రెసిడెంట్లుగా ఉన్నారు. జంగా కౌశిక్ రెడ్డి 2020 మే నుంచి 2021 మే వరకు ఐప్యాక్ లో పనిచేశారు. ఎఫ్ఓఏలో పనిచేసేవారు గతంలో ఐప్యాక్‌లో పనిచేశారు. ఇప్పటికీ కొందరు చేస్తున్నారు. ఇలా చాలామంది ఎఫ్ఓఏ ఏజెన్సీతో, ఐప్యాక్‌తో సంబంధ బాంధవ్యాలు ఉన్నవారే. వీరి జాబితా చాలాపెద్దదే ఉందన్నారు.

### ఐప్యాక్‌లో ఎఫ్ఓఏ అంతర్భాగమే

ఎఫ్ఓఏ అనేది ముమ్మాటికీ ఐప్యాక్‌లో అంతర్భాగమేనని విజయకుమార్ చెప్పారు. రెండు సంస్థల్లో పనిచేసే సిబ్బంది ఒక్కరే. ఐప్యాక్‌లో పనిచేసే మండల, గ్రామ సిబ్బంది దాదాపు 1700మంది వరకు రామ్ ఇన్ ఫోలో ఉన్నారని ఆధారాల్ని బట్టి తెలుస్తోంది. ఇంతమంది ఉద్యోగులు ఏం చేస్తున్నారు? వాలంటీర్లు సేకరించిన సమాచారాన్ని వారు ఎలాంటి అవసరాలకు వినియోగిస్తున్నారు. ప్రజలనుంచి సేకరించిన సమాచారం ప్రైవేట్ వ్యక్తులు, ఏజెన్సీల చేతిలోకి వెళ్తే దానివల్ల ఎలాంటి దుష్పరిణామాలు తలెత్తుతాయో ప్రజలు తెలుసుకోవాలి. ఐప్యాక్ సంస్థ రాష్ట్రంలో చాలా లోతుల్లోకి వెళ్లింది. వాస్తవంగా ప్రజల్ని అన్ని కోణాల్లో ఐప్యాక్ సంస్థ పరిశీలిస్తోంది. పైకి కనిపించే వాలంటీర్ వ్యవస్థ కేవలం నామమాత్రమే. కానీ దాని వెనకుండి వారు సేకరించే సమాచారాన్ని ఐప్యాక్ సంస్థ వివిధ ప్రయోజనాలకు దుర్వినియోగం చేస్తోంది. ప్రజల సమాచారం చౌర్యం జరగడం, దుర్వినియోగం జరగడమనేది ముమ్మాటికీ చట్టవిరుద్ధమేనన్నారు.

### ఐప్యాక్ సమాచారం మేరకే టీడీపీ, ఇతర పార్టీల ఓట్లు తొలగిస్తున్నారు

గతంలో రామ్ ఇన్ ఫో సంస్థ రాష్ట్రంలోని 90 లక్షల ఇళ్ల సమాచారం తమవద్ద ఉందని చెప్పిందని విజయ కుమార్ అన్నారు. ఆ సంస్థ ఐప్యాక్‌లో అంతర్భాగమే కాబట్టి, ప్రజల సమాచారం మొత్తం ఐప్యాక్ గుప్పిట్లోనే ఉన్నట్లుగా భావించాలి. ఐప్యాక్, వైసీపీ కలిసి ప్రజల సమాచారాన్ని ఎలా వాడాలి.. దేనికి వాడాలో ఆలోచిస్తారు. ఐప్యాక్ సమాచారం మేరకే టీడీపీ, ఇతరపార్టీల ఓట్లు తొలగిస్తున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన వెబ్ సైట్లో ఐప్యాక్ వీడియోలు, ఫొటోలు ఉన్నాయి. ఐప్యాక్ కు, ప్రభుత్వ పథకానికి ఏమిటి సంబంధం? ఎఫ్ఓఏలోని వివిధ సంస్థల్లో పనిచేసే ప్రతిఒక్కరికీ ఐప్యాక్ తో ఎంతో కొంత సంబంధం ఉంది. ప్రజల సమాచారం ప్రైవేట్ ఏజెన్సీలకు చేరుతోందని తాము గతంలో మీడియాతో చెప్పిన వెంటనే ఐప్యాక్‌లో పనిచేసే కొందరు సోషల్ మీడియా నుంచి వారి వివరాలను తొలగించారు. ఐప్యాక్‌లో పనిచేసేవారైనా, వాలంటీర్లు అయినా కేవలం జీతానికే పనిచేస్తున్నారు. వారిని తప్పుపట్టాల్సిన పనిలేదు. ఇక్కడ తప్పు పట్టాల్సింది వైసీపీ ప్రభుత్వాన్ని. ప్రభుత్వం ఇలా ప్రజల సమాచారం దుర్వినియోగం చేయడం, స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం ఎంతవరకు సమంజసం. వాలంటీర్లలో దాదాపు 90శాతం మంది అధికారపార్టీ వారే. ఆ విషయం స్వయంగా పలు సందర్భాల్లో ఆ పార్టీ నేతలే చెప్పారు. వాలంటీర్లు సేకరించే సమాచారంలో వైసీపీ ఓటర్లు, ఇతర పార్టీల ఓటర్ల సమాచారం కూడా ఉంది. అందుకే బీ.ఎల్.ఓ లు ఓటర్ల పరిశీలనకు వెళితే, వారితో పాటు వాలంటీర్లుకూడా వెళ్తున్నారు. వైసీపీ ఐప్యాక్ ద్వారానే ప్రజల సమాచారం తస్కరించి, దుర్వినియోగం చేయడం, ప్రజల్ని భయపెట్టి తమదారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తోందని విజయ్ కుమార్ విమర్శించారు.

---

## కుట్రలో భాగంగానే నాకు గన్‌మెన్లను తొలగించారు

**- మండిపడ్డ మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ**



గుంటూరు (చైతన్యరథం): జగన్ సీఎం అయ్యాక ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. వైసీపీ సర్కార్ గన్‌మెన్ల తొలగించడంపై ఆయన మీడియాతో మాట్లాడారు. కుట్రలో భాగంగానే నాకు గన్‌మెన్లను తొలగించారని ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని గట్టిగా విమర్శిస్తున్నానని ఇలాంటి చర్యలకు ప్రభుత్వం పాల్పడిందని, పల్నాడు జిల్లాలో భద్రతపరంగా నాకు ఇబ్బందులు ఉన్నా గన్‌మెన్లను విత్ డ్రా చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలు జగన్‌కు మంచి మెజార్టీ ఇచ్చినా ఉపయోగించుకోలేకపోతు న్నారని, జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కుట్రలు, కుతంత్రాలు, అవినీతి, దోపిడీ, హత్యలు తప్ప మరో కార్యక్రమం లేదన్నారు. ఎంత త్వరగా ఎన్నికలు వస్తే అంత త్వరగా జగన్‌ను ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కన్నా వ్యాఖ్యానించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- భవిష్యత్తుకి భరోసా కార్యక్రమంలో కె శ్యాంబాబు**



పత్తికొండ (చైతన్యరథం): చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కే.ఈ శ్యాంబాబు అన్నారు. భవిష్యత్తుకు భరోసా కార్యక్రమంలో భాగంగా సోమవారం పత్తికొండ పట్టణంలో ఆయన ఇంటింటికి పర్యటించి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మహిళలతో కలిసి పథకాల వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్యనాయకులు మహిళలు కార్యకర్తలు యువత అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా భగ్గుమన్న సర్పంచులు

**ఆందోళనలు, ర్యాలీలతో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు**

**14,15వ ఆర్థిక సంఘం నిధులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి డిమాండ్**

అమరావతి( చైతన్యరథం): పంచాయతీలకు రావాల్సిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ఆందోళనలు, ర్యాలీలతో హోరెత్తించారు. స్పందన కార్యక్రమంలో కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. పంచాయతీల అనుమతి లేకుండానే నిధుల్ని మళ్లించారని.. వాటిని తిరిగి పంచాయతీ ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు జిల్లా కలెక్టర్లను కోరారు. పంచాయతీ వ్యవస్థకు సమాంతరంగా తీసుకువచ్చిన సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థలను గ్రామ పంచాయతీల్లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వాడుకున్న నిధులను తిరిగి తమ ఖాతాల్లో జమ చేయాలని సర్పంచులు... కలెక్టర్లకు వినతి ప్రతం ఇచ్చేందుకు వెళ్లగా... కొన్ని చోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. ఏలూరులో ర్యాలీ నిర్వహించిన సర్పంచులు కేంద్రం విడుదల చేసిన రూ.8వేల 660 కోట్లను వెంటనే పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని జిల్లా స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. నిధులు, విధులు లేకుండా పంచాయతీలను డమ్మీలుగా మార్చడాన్ని వారు నిరసించారు. ప్రభుత్వం వాడుకున్న నిధులను తిరిగి ఇప్పించాలని కోరుతూ కర్నూలు కలెక్టరేట్ వద్ద సర్పంచ్ లు అందోళన చేశారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను సర్పంచ్ ల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ను కలిసేందుకు పోలీసులు అనుమతించకపోవడంతో గేట్లు ఎక్కి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో కలెక్టరేట్ వద్ద కొంత సేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. సర్పంచ్‌ల సమస్యల్ని పరిష్కరించాలని 15 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నెల్లూరులో కలెక్టర్ కు అందజేశారు. సర్పంచ్ ల సమస్యలను పరిష్కరించాలని లేదంటే చలో అసెంబ్లీ, చలో ఢిల్లీ కార్యక్రమం చేపడతామని ఉమ్మడి చిత్తూరు జిల్లా సర్పంచ్ లు మండిపడ్డారు. శ్రీకాకుళంలో పలువురు సర్పంచ్ లు ప్రభుత్వానికి నినాదాలు చేస్తూ అర్ధగన్న ప్రదర్శనలు చేపట్టారు.






తమ నిధులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సర్పంచుల సంఘం అధ్వర్యంలో నిరసన చేపట్టారు. కలెక్టర్ కు వినతి ప్రతం అందించేందుకు వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విజయనగరంలో పులువురు సర్పంచ్ లు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి 15 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

**- టీడీపీ శ్రేణులకు యరపతినేని పిలుపు**



గురజాల (చైతన్యరథం): మరికొద్ది రోజుల్లో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి గుంటూరు జిల్లాలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ శ్రేణులకు టీడీపీ మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం గురజాల పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్ నందు మండల టీడీపీ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురజాల నియోజవర్గంలో జరగబోయే నారా లోకేష్ "యువగళం పాదయాత్ర" కు అందరూ సిద్ధమవ్వాలని, పాద యాత్రను ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతానికి కృషి చేయాలని నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా హమారా.. టీడీపీ హమారా

- టీడీపీ గెలుపు కోసం పోరాటం చేద్దాం



నందిగామ (చైతన్యరథం) : నారా హమారా టీడీపీ హమారా... అనే నినాదంతో మనమందరం కష్టపడి టీడీపీ గెలుపు కోసం పోరాడుదామని, తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసే వరకు అహర్నిశలు కష్టపడదామని శ్రేణులకు మాజీ మండలి చైర్మన్ ఎం.ఏ షరీఫ్ పిలుపునిచ్చారు. సోమవారం నందిగామ పట్టణం మధిర అర్చి రోడ్డు నందు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి షరీఫ్ అని, రాజధాని అమరావతి ప్రాంత వాసులకు దేవుడిలా షరీఫ్ నిలిచారని అన్నారు. మైనారిటీలు మాట ఇస్తే ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తారని, అలాంటి మైనారిటీల ఓట్లతో ఎన్నికల్లో గెలిచిన జగన్... నేడు మైనారిటీలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. దేశ రాష్ట్రపతి ఎన్నికల్లో ఆనాడు చంద్రబాబు కీలక పాత్ర పోషించారని, గత టీడీపీ హయాంలో మైనారిటీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందించడం జరిగిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం దుల్హన్ పథకాన్ని రద్దు చేసి ఆడపడుచులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేసి పేదవాడి కడుపుకొట్టారని అన్నారు. మైనారిటీల సంక్షేమాన్ని, హక్కులను కాలరాసిన జగన్ కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని దేవినేని ఉమా కోరారు.

జగన్ ముఖ్యమంత్రి అయిన అనంతరం ముస్లింలపై రోజు రోజుకు దాడులు పెరిగి పోయాయని, అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి చిత్రహింసలకు గురిచేసి చంపేశారని నియోజకవర్గ టీడీపీ నేత తంగిరాల సౌమ్య మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఈ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

## పేదలను సంపన్నులు చేయటమే టీడీపీ లక్ష్యం : బొరగం శ్రీనివాసులు



బుట్టాయగూడెం(చైతన్యరథం): పేదలను సంపన్నులు చేయటమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని, కె ఆర్ పురం గిరిజన కాలనీలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" టీడీపీ మ్యానిఫెస్టోలోని పథకాలను ఇంటి ఇంటికి వెళ్లి వివరించి కర పత్రాను నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి రాగానే మిని మేనిఫెస్టోలోని మహాశక్తి పథకాలను అందిస్తామని, జగన్ పాలనలో ఏ ఒక్కరూ సతోషం గా లేరని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం, ప్రజల జీవన ప్రమా ణాలు పెంచటం టీడీపీ లక్ష్యమని ఎన్నికలు ఎప్పుడు జరిగినా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని అన్నారు.

## ఒక్క ఇంటిని కూడా నిర్మించని సీఎం

- పేదల గురించి మాట్లాడడం హాస్యాస్పదం
- నాలుగేళ్ల వైసీపీ పాలనపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



చిత్తూరు (చైతన్యరథం): నాలుగేళ్ల వైసీపీ పాలనలో పేదల కోసం ఎన్ని ఇళ్లు నిర్మించారో చెప్పాలని, ఒక్క ఇంటిని కూడా పూర్తిచేసి అందించలేని ముఖ్యమంత్రి జగన్... నేడు పేదల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. అమరావతి రాజధానిలో అర్ -5 జోన్‌లో సెంటు పట్టాల పేరుతో వైసీపీ ప్రభుత్వం రాజకీయం చేస్తోందన్నారు. సోమవారం రాజధానిలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి అబద్ధాలు మాట్లాడుతూ ప్రతిపక్షాలపై మాటల దాడి చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో జగన్ కంటే పెత్తందారు ఎవరూ లేరని 31 కేసులతో బెయిల్ పై ఉన్నవ్యక్తి ప్రతిపక్షాలను పెత్తందారులుగా చిత్రీకరించడం దారుణమన్నారు. సుప్రీం కోర్టు తుది తీర్పుకు కట్టుబడి పనిచేయాల్సిన ప్రభుత్వం... తన రాజకీయ లబ్ధి కోసం హడావిడిగా పట్టాల పంపిణీ చేపట్టడం బాధాకరమన్నారు. 30 లక్షల ఇంటి పట్టాలు ఇచ్చామని డబ్బాలు కొడుతున్న ముఖ్యమంత్రి నాలుగేళ్లలో ఎన్ని ఇళ్లు నిర్మించారో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా? అని సప్తగిరి ప్రసాద్ సవాల్ చేశారు.

## మహాశక్తితో మహిళలకు ఆర్థిక స్వావలంబన

- టీడీపీ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



పీలేరు (చైతన్యరథం): మహిళల ఆర్థిక స్వావలంబనకు తెదేపా ప్రకటించిన మహాశక్తి పథకం ఎంతగానో దోహదపడుతుందని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. పీలేరు పట్టణంలోని బండ్లవంకలోటీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు రెడ్డెమ్మ అధ్యక్షతన ఇంటింటికి నల్లారి కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జాతీయనేతనల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశక్తి ప్రచార తొలి మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకాలను గురించి మహిళలకు అవగాహన కల్పించారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి పథకాల్ని అర్హత ఉన్న ప్రతి మహిళకు అందిస్తామన్నారు. సీఎం జగన్ లా నిబంధనల పేరుతో కోతలు లేకుండా సగర్వంగా అమలు చేస్తామన్నారు. మహాశక్తి పథకాలపై మహిళల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. మహిళలకు చంద్రబాబు ప్రకటించిన వరాలు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయబోతు న్నాయని వెల్లడించారు.

## బీసీల సత్తా ఏంటో వచ్చే ఎన్నికల్లో జగన్‌కు చూపించాలి

- గుంటూరులో బీసీ సర్వసభ్య సమావేశం - ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త నాగబాబు, వీరంకి గురుమూర్తి



గుంటూరు (చైతన్యరథం): బీసీల సత్తా ఎంటో వచ్చే ఎన్నికల్లో జగన్‌కు చూపించాలని, బీసీలు అంటే వెనుకబడిన వర్గాలు కాదు.. తెలుగుదేశం పార్టీకి వెన్ను దన్నుగా నిలిచే అసలు సిసలైన కుటుంబ సభ్యులని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర బీసీ విభాగం సమన్వయకర్త కొత్తా నాగబాబు, రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి వ్యాఖ్యానిం చారు. సోమవారం గుంటూరు జిల్లా పార్టీ కార్యాల యంలో బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీని వాస్ అధ్యక్షతన జోన్ -3 బీసీ విభాగం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పార్టీ పిలుపు మేరకు బీసీ విభాగం నేతలు పనిచేయాలని, బీసీలను అణిచి వేయడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే బీసీ రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడం జరుగుతోందని, ఈ విషయాన్ని బీసీ వర్గాల్లోకి బలంగా తీసుకువెళ్లాలన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం ముసుగులో సామాజిక విద్రోహానికి జగన్‌రెడ్డి పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమం, సామాజిక అభివృద్ధి లేవని, బీసీల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటుంద న్నారు. రిజర్వేషన్లు కుదించి, సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించి, కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి, విద్యా పథకాలు, ఉద్యోగ అవకాశాలు నాశనం చేశారని మండిపడ్డారు. జోన్ -3 స్థాయిలో అసంపూర్తిగా ఉన్న బీసీ కమిటీలను వెంటనే పూర్తి చేసి వైసీపీ బీసీ వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు.

టీడీపీ ఆదరణ పరికరాలిచ్చి బీసీలకు అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి హత్యలు చేస్తూ ఆనందిస్తున్నాడు. బీసీలు మాట్లాడితే కేసు, ప్రశ్నిస్తే కేసు, నిలదీస్తే కేసు అనేలా తయారయ్యారు. నాలుగేళ్లుగా బీసీలను అణగదొక్కడం తప్ప... జగన్‌రెడ్డి బీసీలకు చేసిందేమి లేదన్నారు. బీసీల కోసం తొలినుంచి కట్టుబడి పనిచేస్తున్న పార్టీ టీడీపీ అని అన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీ నాయకులకు మతిభ్రమించింది



- మినీ మ్యానిఫెస్టో ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ అధినేత మినీ మ్యానిఫెస్టో ద్వారా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించిన తరువాత వైసీపీ నాయకులకు మతి భ్రమించిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా, చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గ్రామంలో మినీ మేనిఫెస్టోపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోకి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అందులో ఉన్న ప్రతి పథకం గురించి అమె ప్రజలకు వివరించారు. కేవలం 6 పథకాలతో మహిళలు, యువత, రైతులు, బీసీల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకు అమ్మకు వందనం, పెన్షన్ కార్యక్రమం అలాగే మూడు సిలిండర్లపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సునీత అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన టీడీపీతోనే సాధ్యమన్నారు. ప్రతియేటా రైతులకు పెట్టుబడి కోసం అందిస్తామన్న సాయం పట్ల కూడా రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ప్రజలు వీటి గురించి చర్చించుకుంటున్నారని, వైసీపీ నాయకులకు సూపర్ సిక్స్ పథకాలతో వచ్చే ఎన్నికల్లో తమకు ఓటమి తప్పదనే భావనలో ఉన్నారని అన్నారు.

## ఇండోర్ స్టేడియంపై ఇసుమంతైనా శ్రద్ధలేని కాపు

- టీడీపీ హయాంలో ఇండోర్ స్టేడియంకు రూ. 2 కోట్లు మంజూరు
- నేడు నిర్మాణానికి నోచుకోక ముళ్ల పొదలమయం
- సెల్ఫీ చాలెంజ్ చేసిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం (చైతన్యరథం) : నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఎంతమాత్రం శ్రద్ధ చూపడంలేదని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా అర్ధాంతరంగా ఆగిపోయిన ఇండోర్ స్టేడియం దుస్థితిపై సోమవారం 15వ సెల్ఫీ వీడియోను ఆయన విడుదల చేశారు. రాయదుర్గం పట్టణంలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వం ఇండోర్ స్టేడియం నిర్మాణం కొరకు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. స్థలం అందుబాటులో లేని కారణంగా వెంటనే నిర్మాణపనులను మొదలు పెట్టలేక పోయామన్నారు. అనంతరం పట్టణంలో మోడల్ స్కూల్ పక్కన స్టేడియం పనులను కొంత ఆలస్యంగా ప్రారంభించామన్నారు. పునాదుల దశలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం జరిగిందన్నారు. తర్వాత ఎమ్మెల్యేగా గెలిచిన కాపు రామచంద్రారెడ్డి ఇండోర్ స్టేడియం నిర్మాణంపై శ్రద్ధ తీసుకోకపోవడం వల్లే నేడు అది ముళ్లపొదలమయమైందన్నారు. ప్రతిభావంతులైన గ్రామీణ ప్రాంత యువకులను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఇండోర్ స్టేడియం ఎంతగానో దోహద పడుతుందన్నారు. ఎమ్మెల్యే "కాపు" నిర్లక్ష్యం, అసమర్థత వల్ల స్టేడియం నిర్మాణం అర్ధాంతరంగా ఆగిందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని పునాదుల్లో నిలిచిపోయిన స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేయాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## రాజ్యసభలో ఆప్ ఎంపీ సస్పెన్షన్



న్యూఢిల్లీ: రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌పై సోమవారం సస్పెన్షన్ వేటు పడింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాలను మణిపూర్ అంశం అట్టుడికిస్తోంది. ఈ గందరగోళ పరిస్థితుల మధ్య రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎంపీ సంజయ్ సింగ్‌పై సోమవారం సస్పెన్షన్ వేటు పడింది. పార్లమెంటు ప్రస్తుత సమావేశాలు ముగిసేంత వరకూ ఆయనను సస్పెండ్ చేస్తున్నట్టు రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌కడ్ ప్రకటించారు. సభలో 'అనుచిత ప్రవర్తన' కారణంగా ఆయనను సస్పెండ్ చేసినట్టు ప్రకటించారు. సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేయాలనే తీర్మానాన్ని సభానేత, కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ ప్రవేశపెట్టగా సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది.

### జ్ఞానవాపి మసీదులో ఏఎస్ఐ సర్వేపై

## 26 వరకూ సుప్రీంకోర్టు స్టే



న్యూఢిల్లీ: జ్ఞానవాపి మసీదులో ఏఎస్ఐ సర్వేపై ఈ నెల 26వ తేదీ వరకూ సుప్రీంకోర్టు స్టే విధించింది. సర్వేపై జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై 26వ తేదీ సాయంత్రం 5గంటల వరకూ సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. ప్రతివాదుల వాదన వినేంతవరకూ స్టే విధించాలని తాము భావిస్తున్నామని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. వారణాసి కోర్టు ఆదేశాలపై హైకోర్టును ఆశ్రయించాలని మసీద్ కమిటీకి సీజేఐ ధర్మాసనం సూచించింది. కాశీ విశ్వనాథుడి ఆలయం పక్కనే ఉన్న జ్ఞానవాపి మసీదుపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని (ఏఎస్ఐను) వారణాసికి చెందిన స్థానిక కోర్టు శుక్రవారం ఆదేశించింది. మసీదు ప్రాంగణంలో శివలింగం ఉన్నదని హిందూ కక్షిదారులు చెబుతున్న 'వజూఖానా'ను ఈ సర్వే నుంచి మినహాయించింది.

## మణిపూర్‌లో కేంద్ర మంత్రి ఇంటిపై రాళ్లు

ఇంఫాల్: మణిపూర్‌లో కేంద్ర మంత్రి ఆర్‌కే రంజన్ సింగ్ నివాసంపై మరోసారి దాడి జరిగింది. శాంతియుత నిరసన ప్రదర్శనకు పోలీసులు అనుమతించడంతో సోమవారం ర్యాలీ నిర్వహించిన పలువురు మహిళలు కేంద్ర మంత్రి ఆర్‌కే రంజన్ సింగ్ నివాసం వద్దకు రాగానే కట్టుతప్పారు. ఆయన ఇంటిపై దాడికి దిగారు. రాళ్లు రువ్వారు. అయితే ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు. ఆందోళనకు దిగిన మహిళలను అదుపుచేసేందుకు పోలీసులు లాఠీచార్జి జరిపారు. గత రెండు నెలల్లో రంజన్ సింగ్ ఇంటిపై ఆందోళనకారులు దాడి చేయడం ఇది రెండోసారి. మంత్రి ఇంటిపై దాడి జరిగినప్పుడు ఆ ఇంట్లో ఎవరూ లేరని పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. మణిపూర్‌లో తమ దుస్థితి గురించి పార్లమెంటులో మాట్లాడాలని, ఇంటర్నెట్ సర్వీస్ పునరుద్ధరించాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. మంత్రి నివాసం వద్ద గస్తీ ఉన్న భద్రతా సిబ్బంది సకాలంలో వారిని చెదరగొట్టారు. జాతుల మధ్య ఘర్షణలు ప్రారంభమైన మే 3వ తేదీన తొలిసారి మణిపూర్‌లో ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేశారు. ఆ తర్వాత కూడా పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో ఇంటర్నెట్ సర్వీసులపై నిషేధాన్ని ప్రభుత్వం పొడిగిస్తూ వస్తోంది. కాగా, గత జూన్ 15న కూడా రంజన్ సింగ్ ఇంటిపై ఆందోళనకారులు దాడికి దిగారు. రాళ్లు రువ్వడంతో పాటు ఇంటికి నిప్పుపెట్టారు.

## జల్ జీవన్ మిషన్‌లో తీసికట్టుగా ఏపీ పనితీరు

ఢిల్లీ : జల్ జీవన్ మిషన్ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనితీరు బాగాలేదని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పారు. రాజ్యసభలో బీజేపీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు సోమవారం మంత్రి షెకావత్ బదులిస్తూ కేంద్ర నిధులను ఏపీ ప్రభుత్వం వాడుకోవడం లేదన్నారు. 2021 నుంచి ఈ పథకం నిధులను ఏపీ వినియోగించుకోలేదని వెల్లడించారు. జల్ జీవన్ అమలులో పనితీరు సరిగా లేని రాష్ట్రాల్లో ఏపీ ఒకటని స్పష్టం చేశారు. జల్ జీవన్ పథకానికి చెల్లింపుల్లో ఏపీ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తున్నామని షెకావత్ రాజ్యసభకు తెలియజేశారు.

# ఉభయ సభలు వాయిదా

### - మణిపూర్ ఉదంతంపై అట్టుడికిన పార్లమెంట్ -

న్యూఢిల్లీ: మణిపూర్ అంశంపై అట్టుడుకుతున్న పార్లమెంటు వరుసగా మూడో పనిదినమైన సోమవారం కూడా ఎలాంటి సభా కార్యక్రమాలు లేకుండా వాయిదా పడింది. పార్లమెంట్ ఉభయ సభల్లోనూ మణిపూర్ అంశంపై చర్చకు విపక్షాల పట్టుబట్టాయి. ఈ అంశంపై ప్రధాని ప్రకటన చేయాలని డిమాండ్ చేశాయి. మణిపూర్ అంశంపై స్వల్పకాలిక చర్చకు ప్రభుత్వం సుముఖంగా ఉండగా, విపక్ష పార్టీలు మాత్రం సభా కార్యక్రమాలను రద్దు చేసి పూర్తి స్థాయి చర్చ జరపాలని, ప్రధాని సభకు హాజరై చర్చ అనంతరం సమగ్ర ప్రకటన చేయాలని పట్టుబడుతున్నాయి. ఇందుకు ప్రభుత్వం నిరాకరిస్తోంది. సోమవారం ఉభయ సభలు ప్రారంభమైన వెంటనే మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టాయి. సభ్యులు ఇచ్చిన నోటీసులపై స్వల్పకాలిక చర్చకు అటు లోక్‌సభ స్పీకర్, ఇటు రాజ్యసభ చైర్మన్ అంగీకరించారు. అయితే రూల్ 267 కింద సభా కార్యకలాపాలన్నీ నిలిపివేసి మణిపూర్‌పై చర్చ జరపాలని రాజ్యసభలో ప్రతిపక్ష నేత ఖర్గే పట్టుబట్టారు. దీనికి రాజ్యసభ చైర్మన్ అనుమంతిచకపోవడంతో ప్రతిపక్షాల సభ్యులు నినాదాలతో సభను హెరాెత్తించారు. మొదట సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. సభ తిరిగి సమావేశమైన తరువాత కూడా ప్రతిపక్ష సభ్యుల ఆందోళన కొనసాగింది. ఈ సందర్భంగా ఆప్ సభ్యుడు సంజయ్ సింగ్ అనుచితంగా ప్రవర్తిస్తున్నారంటూ ఈ సమావేశాలు ముగిసే వరకూ సస్పెండ్ చేసి సభను మరోసారి వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తరువాత సంజయ్ సింగ్ సస్పెన్షన్‌పై ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో సభను మంగళవారానికి వాయిదా వేశారు. విపక్షాల పట్టుదల నేపథ్యంలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ మణిపూర్‌పై జరిగే స్వల్పకాలిక చర్చలో పాల్గొనాలని ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు. అక్కడ మహిళలపై జరుగుతున్న దారుణాలను రాజకీయం






చేయవద్దన్నారు. కాగా 1990 తర్వాత రూల్ 267 కింద రాజ్యసభలో 11సార్లు చర్చిం చారు. చివరిగా..2016లో నోట్ల రద్దుపై దీర్ఘకాలిక చర్చ జరిగింది. లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. విపక్షాల నిరసనలతో పలు సార్లు వాయిదా పడింది. పూర్తిస్థాయి చర్చ జరగా ల్సిందేనని, సభలో మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్, ఆర్జేడీ, ఎంఐఎం, వామపక్షాలు, బీఆర్ఎస్, తదితర ప్రతిపక్షాలు గళమెత్తాయి. ప్రధాని సమక్షంలోనే చర్చ జరగాలని డిమాండ్ చేశాయి. దీనికి స్పీకర్ అనుమతించలేదు. ప్రతిపక్ష సభ్యులు ఇండియా ఫర్ మణిపూర్ అంటూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. సభ్యుల పోటాపోటీ నినాదాలతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను కొద్ది సమయం పాటు వాయిదా వేశారు.

**చర్చకు మేము సిద్ధం: అమిత్‌షా**

వాయిదా అనంతరం సభ తిరిగి సమావేశమైన తరువాత కూడా ఇటు అధికార పక్షం, అటు విపక్షం పట్టువిడుపులు లేని ధోరణి ప్రదర్శిస్తుండటంతో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. చర్చ సజావుగా జరిగేలా సహకరించాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. మణిపూర్ అంశంపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. విపక్షాలు చర్చకు ఎందుకు సుముఖంగా లేరో అర్థం కావడం లేదు. ముందు సభలో చర్చను జరగనీయండి. అత్యంత సున్నితమైన ఈ అంశంలో వాస్తవం ఏమిటనేది దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అమిత్‌షా అన్నారు. మణిపూర్‌లో హింసాకాండపై పార్లమెంటులో ప్రతిష్టంభనపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలుసుకున్న అనంతరం అమిత్‌షా ఈ ప్రకటన చేయడం విశేషం. ఆయన ప్రకటన తరువాత కూడా మణిపూర్ అంశంపై ప్రధాని మోదీ సభలో ప్రకటన చేయాలంటూ విపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించటంతో లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేశారు.

**పోటాపోటీ ఆందోళనలు**

ఇదిలా ఉండగా.. పార్లమెంట్ ఆవరణలో కూడా అధికార, విపక్ష పార్టీల ప్లకార్డులతో పోటాపోటీగా ఆందోళనలు చేశారు. పార్లమెంట్ గాంధీ విగ్రహం ఎదుట ప్రతిపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. ఇండియా ఫర్ మణిపూర్ నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని నిరసనలో పాల్గొన్నారు. వీరికి పోటీగా బీజేపీ ఎంపీలు కూడా గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేశారు. బెంగాల్ హింస, రాజస్థాన్‌లో మహిళలపై జరుగుతున్న నేరాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై పార్లమెంట్ లో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో భారీ వర్షాలు

### - ఇళ్ల నుంచి బయటకు రావొద్దని హైదరాబాద్ ప్రజలకు సూచన



హైదరాబాద్ : తెలంగాణను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాగులు, వంకలు పొంగి పొంగడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. హైదరాబాద్ నగరంలో రహదారులు అన్ని నీట మునగడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోవడంతో జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో ఐదురోజుల పాటు వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో పాటు 40-50 కిలోమీటర్ల ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు సురక్షితంగా ఉండాలని అధికారులు సూచించారు. సోమవారం హైదరాబాద్‌లో వర్షం కారణంగా రోడ్లన్నీ చెరువులను తలపించాయి. మరోవైపు.. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సురక్షిత ప్రాంతాల్లోకి మళ్లించారు. అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు ఇళ్లను వదలి బయటకు రావొద్దని జీ హెచ్ ఎం సీ అధికారులు సూచించారు. .

**ఏపీకి భారీ వర్ష సూచన..!**

రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం హెచ్చరించింది. కోస్తా తీరం వెంబడి గంటకు 65 కిలోమీటర్ల వేగంగా ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో అల్లూరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురువనున్నాయి. మరోవైపు.. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

## పోలవరం ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పలేం

- తేల్చిచెప్పిన కేంద్ర జలశక్తి శాఖా మంత్రి
- మొదటి దశ కింద రూ.12 వేల కోట్ల విడుదలకు అనుమతి

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి... కేంద్ర ప్రభుత్వం కీలక విషయాలు వెల్లడించింది. దశల వారీగానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నట్లు తేల్చి చెప్పింది. సోమవారం రాజ్యసభలో టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర సహాయ మంత్రి బిశ్వేశ్వర్ టుడు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దీంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఇప్పట్లో పూర్తి కానట్లేనని స్పష్టమవుతోంది. తొలిదశలో 41.15 మీటర్ల నీటి నిల్వతో చేపట్టినట్లు ఏపీ సర్కార్ చెప్పిందన్న మంత్రి.. ఇందుకు రూ. 17వేల 144 కోట్లు ఖర్చవుతుందని ప్రతిపాదించినట్టు వివరించారు. ఈ నిధుల విడుదలకు కేంద్రం ఆమోదించినట్టు తెలిపారు. మిగిలిన పనులకు అదనంగా రూ.12వేల 911 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపినట్టు.. కేంద్రమంత్రి వివరించారు. అయితే, పోలవరం నిధులపై.. గత నిర్ణయాన్ని సవరిస్తూ మంత్రివర్గం తాజా ప్రతిపాదనలు పెట్టిందన్న మంత్రి.. వాటిని ఆమోదించాల్సి ఉందని వివరించారు. ఈ క్రమంలో పోలవరం నిర్మాణ విషయంలో తొలుత.. 2024 జూన్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయించామన్న కేంద్ర మంత్రి.. 2020- 2022లో వచ్చిన వరదల కారణంగా ఆలస్యమైందని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో.. మంత్రి తన సమాధానంలో పేర్కొనలేదు. ప్రాజెక్టు నిర్మాణం ఫలానా సంవత్సరంలో పూర్తవుతుందనే స్పష్టత ఇవ్వకపోవడం చర్చనీయంశంగా మారింది.



## ఇండోనేషియాలో పడవ బోల్తా

**- 15 మంది మృతి, 19 మంది గల్లంతు**



**జకార్తా:** ఇండోనేషియాలోని సులవేసి ద్వీపంలో పడవ మునిగిపోవడంతో కనీసం 15 మంది మృతి చెందారు. మరో 19 మంది గల్లంతయ్యారు. ఆగ్నేయ సులవేసి ప్రావిన్స్ రాజధాని కేందారీకి దక్షిణంగా 200 కి.మీ దూరంలో ఉన్న మునా ద్వీపానికి ఈ నౌక ప్రజలను తీసుకువెళుతోంది. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించిన కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. మునిగిపోయిన పడవలో మొత్తం 40 మంది ప్రయాణికులు ఉండగా 15 మంది మృతి చెందినట్లు నిర్ధారించారు. 19 మంది గల్లంతయ్యారు. ఆరుగురు ప్రాణాలతో బయటపడ్డారని అధికారులు తెలిపారు. అర్ధరాత్రి సమయంలో ఈ సంఘటన సంభవించినట్లు అధికారులు తెలిపారు. బాధితులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించారని, ప్రాణాలతో బయటపడిన వారు ఇప్పుడు స్థానిక ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని చెప్పారు.

## చైనాలో జిమ్ పైకప్పు కూలి 11 మంది మృతి



**బీజింగ్:** చైనాలో ఈశాన్య ప్రాంతంలోని ఒక జిమ్‌లో పైకప్పు కూలిపోవడంతో 11 మంది మృతి చెందారు. ఈ సంఘటన ఆదివారం క్వికిహార్ నగరంలో జరిగింది. జిమ్ పైకప్పుపై వర్షపు నీరు నిల్వ ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రాంగణంలో మొత్తం 19 మంది ఉన్నారని, వీరిలో 15 మంది శిథిల క్రింద ఉండిపోవడంతో నలుగురిని ప్రాణాపాయం నుండి కాపాడగా, మరో 11మంది మరణించినట్లు అధికారులు తెలిపారు.

## సుడాన్‌లో విమాన ప్రమాదం

**- 9 మంది మృతి**



**కార్టూమ్:** సూడాన్‌లోని పోర్ట్ సుడాన్ ఎయిర్‌పోర్ట్‌లో ఒక పౌర విమానం సాంకేతిక లోపం కారణంగా కూలిపోయింది, ఈ ప్రమాధంలో నలుగురు సైనిక సిబ్బందితో సహా 9 మంది మృతి చెందారు. ఈ ప్రమాదంలో ఒక చిన్నారి ప్రాణాలతో బయటపడిందని అధికారులు తెలిపారు.

# కెనడాలో భారత విద్యార్థిపై దాడి

**- చికిత్స పొందుతూ మృతి -**

**టొరంటో:** కెనడాలోగుర్తు తెలియని వ్యక్తుల పాశవిక దాడిలో తీవ్రంగా గాయపడిన భారత విద్యార్థి ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఫుడ్ డెలివరీ బాయ్‌గా పని చేస్తున్న 24 ఏళ్ల గుర్విందర్ నాథ్ ఒంటారియో ప్రావిన్స్‌లోని మిస్సిసాగాలోని ఈ నెల జూలై 9న తెల్లవారుజామున 2:10 గంటలకు పిజ్జా డెలివరీకి వెళ్లగా గుర్తు తెలియని దుండగులు అతనిపై దాడి చేసి అతని వాహనాన్ని దొంగిలించడానికి ప్రయత్నించారని స్థానిక న్యూస్ ఛానెళ్లు తెలిపాయి. అతడి వాహనాన్ని దొంగిలించే ఉద్దేశంతోనే దుండగులు పిజ్జా ఆర్డర్ చేశారని పోలీసు అధికారులు తెలిపారు. నాథ్ వచ్చిన తర్వాత, అతనిపై దాడి చేసి, అతని వాహనాన్ని తీసుకుని దుండగులు పరారయ్యారు. వారి దాడిలో తీవ్రంగా గాయపడిన నాథ్‌ను పోలీసులు ట్రామా సెంటర్‌కు



తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాథ్ ఈ నెల 14వ తేదీన మృతి చెందినట్లు టొరంటోలోని భారత కాన్సులేట్ కార్యాలయం ఆదివారం తెలిపింది. భారత కాన్సులేట్ జనరల్ సిద్ధార్థనాథ్ దీనిపై స్పందిస్తూ గుర్విందర్ నాథ్ మరణం ఎంతో బాధాకరమన్నారు. అతడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. గుర్విందర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. అతడి మృత దేహాన్ని ఈ నెల 27న భారత్ తరలించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నాథ్ 2021 జూలైలో ఉన్నత విద్య కోసం భారతదేశం నుండి కెనడాకు చేరుకున్నాడు. చదువు పూర్తయిన తరువాత సొంతంగా పిజ్జా సెంటర్ ప్రారంభించాలని ప్రణాళికలు వేసుకున్నాడు. అతడి మృతికి సంతాపంగా మిస్సిసాగాలో ఆదివారం 200 మందికి పైగా భారతీయ విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

# తుర్కియే నౌకలో పేలుడు పదార్థాల ఆనవాళ్లు

**గత మే నెలలో ఈ నౌక ఉక్రెయిన్ వెళ్లిందని రష్యా ఎఫ్ఎస్‌బి వెల్లడి**



**మాస్కో:** తుర్కియే నుండి రష్యాలోని రోస్టోవ్-అన్-డాన్ నౌకాశ్రయానికి ఆహార ధాన్యాలు లోడు చేసుకునేందుకు వస్తున్న నౌకలో పేలుడు పదార్థాల ఆనవాళ్లను కనుగొన్నట్లు రష్యాలోని ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్‌బి) సోమవారం తెలిపింది. గత మే నెలలో ఈ నౌక ఉక్రెయిన్‌లోని కిలియా ఓడరేవులో ఆగిందని, ఉక్రెయిన్‌కు పేలుడు పదార్థాలను రవాణా చేసేందుకు దీనిని ఉపయోగించినట్లు ఎఫ్ఎస్‌బి తెలిపింది. ఈ నెల మొదట్లో టర్కిష్ నౌకాశ్రయం తుజ్లాలో ఉన్నప్పుడు నౌక పేరును మార్చారని, సిబ్బందిని కూడా మార్చారని తెలిపింది. పాత సిబ్బందిలో 12 మంది ఉక్రేనియన్ జాతీయులు ఉన్నారని చెప్పింది. వీటన్నింటిని చూస్తుంటే ఉక్రెయిన్‌కి పేలుడు పదార్థాలను రవాణా చేసేందుకు విదేశీ పౌర నౌకను ఉపయోగించి నట్లు తెలుస్తోందని పేర్కొంది. ఆ నౌకను కెర్చ్ జలసంధిలో తనిఖీ చేయగా పేలుడు పదార్థాల ఆనవాళ్లను బయటపడటంతో, దాని ప్రయాణాన్ని కొనసాగించకుండా నిషేధించటంతో అది రష్యన్ జలాలను వీడి వెళ్లినట్లు ఎఫ్ఎస్‌బి తెలిపింది. రష్యా తన నల్ల సముద్రపు ఓడరేవుల నుండి ధాన్యాన్ని ఎగుమతి చేయడానికి ఉక్రెయిన్‌ను అనుమతించిన ఒప్పందం నుండి వైదొలిగిన ఒక వారం తర్వాత ఈ సంఘటన జరిగింది. నౌకల్లో భద్రతా తనిఖీలు క్షుణ్ణంగా జరుగుతున్నాయి.



# గ్రీస్‌లో కార్చిచ్చు కల్లోలం

**- వేలాది మందిని తరలిస్తున్న అధికారులు**

**ఏథెన్స్:** యూరప్ దేశం గ్రీస్‌లో కార్చిచ్చులు కల్లోలం రేపుతున్నాయి. ద్వీపాల సమూహమైన గ్రీస్‌లో కార్చిచ్చు చెలరేగటంతో కోర్ఫు ద్వీపం నుండి అధికారులు సోమవారం దాదాపు 2,500 మందిని ఖాళీ చేయించారు. అనేక ప్రాంతాల్లో కార్చిచ్చులను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బంది నిర్విరామంగా పోరాడుతున్నారు. ఇప్పటికే వేలాది ఎకరాల అడవులను దగ్ధం చేసిన కార్చిచ్చు జనావాసాలపైకి వస్తుండటంతో పలు ప్రాంతాల నుండి ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. రోడ్స్ ద్వీపంలో ఇప్పటికే పదివేల మంది ప్రజలు ఇళ్లను వదిలి వెళ్లిపోయారు. గ్రీసు దేశానికి వచ్చిన చాలా మంది పర్యాటకులు స్వదేశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం నుండి సోమవారం వరకు సుమారు 2,400 మంది పర్యాటకులను, స్థానికులను కోర్ఫు ద్వీపం నుండి ఖాళీ చేయించారు. గ్రీస్‌ను కొద్ది కాలంగా విపరీతమైన వేడి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఇది అడవి మంటల ప్రమాదాన్ని మరింత పెంచింది. ఇది పర్యాటక సీజన్ కావటంతో పెద్ద సంఖ్యలో వచ్చిన సందర్శకులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. హోటళ్లను ఖాళీ చేయిస్తుం డటంతో పర్యాటకులు, కొంతమంది స్థానికులు జిమ్‌లు, పాఠశాలలు, హోటల్ సమావేశ కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్నారు. ట్రాన్స్‌పోర్ట్ అడ్మినిస్ట్రేటర్ కెల్లీ స్క్విరెల్ మాట్లాడుతూ, రోడ్స్‌లోని తన హోటల్ నుండి ప్రజలను ఖాళీ చేయమని పోలీసులు ఆదేశించారన్నారు. పర్యాటకులు విపరీతమైన వేడిలో గంటలకొద్దీ నడవాల్సి వస్తోందన్నారు. గత ఏడాది పర్యాటక సీజన్‌లో రోడ్స్ ద్వీపానికి 25 లక్షల మంది వచ్చారు. గ్రీస్‌లోని సందర్శకులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో రోడ్స్ ప్రధానమైనది. దాదాపు 30,000 మంది ప్రజలను రోడ్స్‌లో అడవి మంటల కారణంగా గత వారాంతంలో బయటకు తరలించారు. 16,000 మందిని భూమార్గంలో, 3,000 మందిని సముద్ర మార్గంలో తరలించారని పోలీసులు తెలిపారు. మరికొందరు వారి స్వంత రవాణాను ఉపయోగించుకోవాల్సి వచ్చింది. అనేక ట్రావెల్ కంపెనీలు రోడ్స్‌కు తమ విమానాలను నిలిపివేసాయి. అయితే విదేశీయులను వారి దేశాలకు చేర్చేందుకు మాత్రం సహాయం చేస్తున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుండి రోడ్స్ ద్వీపంలో మంటలను ఆర్పడానికి విమానాల ద్వారా రసాయనాలను వెదజల్లుతున్నారు. సాధారణంగా ప్రతి వేసవిలో గ్రీస్‌లో కార్చిచ్చులు రేగుతుంటాయి. అయితే ఈ సారి తీవ్రస్థాయిలో మంటలు చెలరేగటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వేసవిలో 45 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలతో అత్యంత గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

# మద్యం మత్తులో కారు నడిపిన న్యూజీలాండ్ మంత్రి, చివరికి రాజీనామా



**వెల్లింగ్‌టన్:** మద్యం మత్తుతో కారును అడ్డదిడ్డంగా నడిపి కొన్ని వాహనాలను ఢీకొట్టిన మంత్రి చివరి కి రాజీనామా చేయాల్సి వచ్చింది. మంత్రిని అడ్డుకొని బ్రీతింగ్ టెస్ట్ చేయబోయిన పోలీసులపై మండిపడి నానా గొడవ చేశారు. కానీ పోలీసు లు ఆమెను ఎట్టకేలకు అరెస్ట్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేశారు. దీంతో ఆ మంత్రి పదవికే ఎసరు వచ్చింది. న్యూజిలాండ్ మంత్రి కిరి అలెన్, వెల్లింగ్‌టన్ లో ఆదివారం రాత్రి 9గంటల ప్రాంతంలో మద్యం తాగి కారును అతివేగంగా నడిపారు. ఈ క్రమంలో ఓ పార్కింగ్ ప్లేసులో వాహనాలకు ఢీకొన్నారు. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను పరీక్షించగా మొదట శ్వాస పరీక్షలకు ఆమె అంగీకరించలేదు సరికదా పోలీ సులతో వాగ్వాదం పెట్టుకున్నారు. నోరు పారేసుకున్నారు. కానీ పోలీసు లు సమన్వయం పాటిస్తూ ఆమెకు పరీక్షలు చేయగా మోతాదుకు మించి మద్యం తాగినట్లుగా నిర్ధారించారు. ఆమెను అరెస్ట్ చేయటానికి యత్నించి న్నప్పుడు కూడా నానా రచ్చ చేశారు. కానీ పోలీసులు ఎట్టకేలకు ఆమెను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి, నాలుగు గంటలపాటు అక్కడే ఉంచారు. క్రిమినల్ కేసులు నమోదు చేయటంతో తప్పనిసరి పరిస్థితులలో ఆమె సోమవారం తన పదవికి రాజీ నామా చేశారు. కోర్టులో ఆమె దోషి అని తేలితే జరిమానాతో పాటు ఆమె డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దయ్యే అవకాశం ఉంది. ఈ ఘటన అనంతరం న్యూజిలాండ్ ప్రధాని క్రిస్ హిప్కిన్స్ సోమవారం ఉదయం మంత్రి అలెన్‌తో మాట్లాడారు. ఆమె మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నా రని.. మంత్రిగా విధులు నిర్వహించేం దుకు తగినంత ఫిట్‌గా లేరని పేర్కొన్నారు. ప్రతిభావంతమైన నేతగా పేరొందిన అలెన్ పరిస్థితి ఇలా అవటం బాధ కలిగిస్తోందన్నారు. తన పరిస్థితిని గుర్తించిన అలెన్ పదవి నుండి వైదొలగటానికి అంగీకరించి రాజీనామా చేశారని తెలిపారు. అయితే ఆమె పార్లమెంట్ సభ్యురాలి గా మాత్రం కొనసాగుతారు. నిజానికి అలెన్ ఒకప్పుడు లేబర్ పార్టీలో తిరుగులేని నేతగా పేరొందారు. మంచి పేరుంది. లేబర్ పార్టీలో చాలా వేగంగా ఎదిగిన 39 ఏళ్ల అలెన్ భర్తతో విభేధాలు రావటంతో విడిపోయారు. దీంతో ఆమె మానసికంగా కృంగిపోయారు. ఒకప్పుడు ఎటువంటి క్లిష్టపరిస్థితికి సంబంధించిన విష యంలోనైనా సరే కీలక నిర్ణయాలు తీసుకునే ఆమె భర్తతో విడిపోయాక ప్రవర్తన మొత్తం మారిపోయింది. గత కొంత కాలంగా ఆమె ఇతర ఉద్యోగులతో కూడా సరిగా ప్రవర్తించ టంలేదనే ఆరోపణలున్నాయి.


నువ్వో ముఖ్యమంత్రి..
నీ మంత్రులు.. ఓ మంత్రులు
- గండికోట రిజర్వాయర్లో నిర్వాసితుల్ని ముంచేశారు.
- అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 62 మంది చంపేసారు
- పింఛా ప్రాజెక్ట్ కొట్టుకుపోయింది.
- పులిచింతల డ్యామ్ గేటు కొట్టుకుపోయింది
- గుండ్లకమ్మ ప్రాజెక్ట్ 3వ గేట్ మూలపడింది
- పోలవరం గోదారిలో ముంచేసారు
గుండ్లకమ్మలో విరిగిన గేటు..
వృధాగా పోతున్న వరద నీరు
డయాఫ్రం విధ్వంసం..
ఎవరి వైఫల్యం..?
అన్ని ఇరిగేషన్ ప్రాజెక్ట్లు పడుకోబెట్టారు